నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 14, జూన్ 2024 | 16 పేజీలు



## ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



16లో...

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు




16లో...

# క్షేత్ర సహాయకులపై పని భారం

- ముమ్మరంగా సాగుతున్న పనులు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1740 జీపీలు
- విధుల్లో 1078 మంది క్షేత్రసహాయకులు
- భారమైన అదనపు బాధ్యతలు
- ఖాళీ పోస్టుల భర్తీకు డిమాండ్

వివరాలు 2లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : దారిద్ర రేఖకు దిగువనున్న వారికి పనులు కల్పించేందుకు గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2005 సంవత్సరం ఆగష్టు 25న అప్పటి ప్రధానమంత్రి డా.మన్మోహన్‌సింగ్ ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించారు. సంవత్సరంలో వంద రోజులు పని కల్పించేందుకు గాను గ్రామీణ ప్రాంతాల్లో పనులు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రజల్లో కొనుగోలు శక్తి పెంపొందింప చేసే దిశగా ధనిక, పేద వ్యత్యాసాలను తగ్గించేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. దశాబ్ధ కాలంలో దేశవ్యాప్తంగా పథఖాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తూ కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారు. కరువు నివారణ, అడవుల పెంపకం, నీటి కాలువల నిర్మాణం, చెరువుల్లో మట్టి తొలగింపు, వరదల నివారణ రక్షణ చర్యలు, రహదారుల అభివృద్ధి, భవనాల నిర్మాణం తదితర పనులు ఈ పథకం కింద నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో పథకాన్ని ప్రారంభించి జూన్ వరకు కొనసాగిస్తున్నారు. వర్షాలు కురవగానే పనులు నిలిపివేస్తారు.



- డిజిటల్ ప్రింట్ వస్త్రాలతో కుదేలవుతున్న చేనేత
- జిల్లాలో అత్యధిక జియో ట్యాగులు
- ఆదుకోని చేనేతమిత్ర త్రిఫ్ట్ పథకాలు
- నేతపై ఆసక్తి చూపని యువత
- ప్రభుత్వమే యారన్ డిపోలు ఏర్పాటు చేయాలి


# చేనేతలకు చేయూత కరువు

చండూరు, ప్రభాతవార్త: మానవాళికి వస్త్రాన్ని అందించిన నేతన్న బతుకులు నేడు ఆధునిక యంత్రాలతో పోటీ పడలేక ఛిద్రమవుతున్నాయి.మువన్నెల జెండా నేసిన చేనేతకు నేడు చేయూత కరువైందని నేతన్నలు మనోవేధనకు గురవుతున్నారు. చేనేత గొప్పదనం గురించి ఉపన్యసించే రాజకీయ నాయకులు వారి జీవితీఆలను బాగు చేసే బాధ్యతనుండి మాత్రం తప్పుకుంటున్నారని నేతన్నలు ఆగ్రహిస్తున్నారు. మగ్గాల శబ్దాలతో నాట్యమాడాల్సిన నేతన్నల విధులు చేతినిండా పనులు లేక నిశబ్దంతో రోధిస్తున్నాయి.



2లో...

## రవాణా పేరుతో గ్యాస్ ఏజెన్సీల అదనపు చార్జీల మోత




16లో...

- ఆన్‌లైన్‌లో మెసేజ్ రూపంలో రూ. 876 /-
- వసూలు చేసేదిమాత్రం రూ. 940 /-
- సబ్సిడీ రాకపోగా, లబ్దిదారులపై రూ. 60నుంచి 70 రూపాయలు అదనపు చార్జీల భారం
- లబోదిబో మంటున్న వినియోగదారులు

2లో..

# క్షేత్రసహాయకులపై పనిభారం

మొదటి పేజీ తరువాయి

ఎక్కువగా వేసవిలో కూలీలకు పనులు కల్పించే నిమిత్తం పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తూ కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారు. కరువు నియంత్రణ, అడవుల పెంపకం, నీటి కాలువల నిర్మాణం, చెరువుల్లో మట్టి తొలగింపు, నివారణ రక్షణ చర్యలు, రహదారుల అభివృద్ధి, భవనాల నిర్మాణం తదితర పనులు ఈ పథకం కింద నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో పథకాన్ని ప్రారంభించి జూన్ వరకు కొనసాగిస్తారు. వర్షాలు కురవగానే పనులు నిలిపివేస్తారు. ఎక్కువగా వేసవిలో కూలీలకు పనులు కల్పించే నిమిత్తం పథకాన్ని వేగవంతంగా అమలు చేస్తారు. ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, కార్యాలయ సిబ్బంది విధులను నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా క్షేత్ర సహాయకుల కొరత ఉండడంతో ఉన్న వారిపై పనిభారం పడుతుంది. ఒక్కొక్క క్షేత్ర సహాయకుడు రెండు మూడు గ్రామాల్లో పనులను పర్యవేక్షిస్తున్నారు. దీంతో పని భారం పెరిగి క్షేత్ర సహాయకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సంవత్సరం కూలీల సంఖ్య పెరుగుతుంది. వ్యవసాయ రంగంలో యంత్రాల వినియోగం పెరిగే సరికి ఉపాధి కోల్పోయి కూలీలు జాబ్‌కార్డులను పొంది ఉపాధి పనులకు వెళ్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీల సంఖ్య పెరుగుతుంది. పనులు ముమ్మరంగా జరుగుతున్న క్రమంలో క్షేత్ర సహాయకుల కొరత కొట్టొచ్చినట్టుగా కనిపించడంతో పనుల్లో జాప్యం జరుగుతుంది. నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉండగా 513 మంది క్షేత్ర సహాయకులు ఉన్నారు. ఖాళీగా ఉన్న గ్రామాలలో ఉన్నవారికి అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.7,60,181 మంది కూలీలు నల్గొండ జిల్లాలో ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలలో 287 గ్రామపంచాయతీలో మాత్రమే క్షేత్ర సహాయకులు పనిచేస్తున్నారు. 5,77,294 మంది కూలీలు నమోదయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలకు 278 మంది క్షేత్ర సహాయకులు పనిచేఉ్తన్నారు. 2,57,919 మంది కూలీలు నమోదయ్యారు. ఒక్కొక్క గ్రామానికి ఒక క్షేత్ర సహాయకుడు ఉండాలి. పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్న వారిపైనే భారం పడుతుంది. ఒక్కొక్క క్షేత్ర సహాయకుడికి రూ.10వేలు నెల వేతనం చెల్లిస్తున్నారు. వారు కూడా చాలిచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు తక్కువగా ఉండడంతో క్షేత్ర సహాయకుడిగా పని చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు క్షేత్ర సహాయకులను విధుల నుంచి తొలగించారు. తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపట్టగా తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉండగా 1,078 మంది క్షేత్ర సహాయకులు పనిచేస్తున్నారు. 662 క్షేత్ర సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పనులు ముమ్మరంగా జరుగుతున్న సమయంలోనైనా వారిని నియమించకపోవడంతో ఉన్న వారు ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు ఎంతమంది కూలీలు పనులకు వచ్చారన్నది వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. రెండు, మూడు గ్రామాల కూలీల వివరాలను ఒకే క్షేత్ర సహాయకుడు నమోదు చేయాలంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఏళ్ళ తరబడి ప్రభుత్వం పోస్టులను ఖాళీగా ఉంచుతుంది. ప్రతి గ్రామపంచాయతీని యూనిట్‌గా తీసుకుని ఉపాధి పనులను గుర్తించాలి. ఈ క్రమంలో భారం అవుతుందని క్షేత్ర సహాయకులు అంటున్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. సదరు గ్రామపంచాయతీలకు ఒక్క క్షేత్ర సహాయకుడిని నియమించలేదు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. రోజురోజు పనులకు వెళ్తున్న కూలీల సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే వరకు కూలీలు ఉపాధి పనులకు వెళ్తుంటారు. ఈ క్రమంలో వేతనాలను రూ.300లకు పెంచాలని సంవత్సరంలో పని దినాలను కూడా 200లకు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సీపీయం, సీపీఐ అనుబంధ సంఘాలు నిత్యం ఇదే సమస్యపై పోరాటాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పని దినాల పెంపు, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా క్షేత్ర సహాయకులు పోస్టులు ఖాళీగా ఉండడంతో తప్పని పరిస్థితుల్లో స్థానికంగా ఉండే సీనియర్ మేట్లకు బాధ్యతలను అప్పగించారు. నిత్యం నిర్వహించే పనులు, కూలీల హాజరు శాతం, తదితర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తుంటారు. దశాబ్ధ కాలంలో నిర్విఘ్నంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఎంతోమంది నిరుపేద కూలీలు ఈ పథకం ద్వారా ఉపాధి కలగడంతో పాటు లబ్ధి పొందుతున్నారు. కొత్త నిబంధనలు ప్రవేశపెట్టి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తుంటే ట్రేడ్ యూనియన్ సంఘాల్లో ఆందోళనలు చేస్తున్నాయి. ఉపాధి పథకాన్ని మరింత పటిష్ట పరచాలని, గ్రామీణ ప్రాంతాల్లో పనులు పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఈ పథకం కింద గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రోడ్లను నిర్మించడంతో ప్రజలు ఇబ్బందులు తొలిగాయి. వర్షాకాలం వస్తే బురదమయంగా మారి గుంటల్లో నీరు నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సిమెంట్ రోడ్ల నిర్మాణంతో సౌకర్యం కలిగింది. అదేవిధ:గా చెరువుల్లో పూడిక తొలగింపుతో నీటి సామర్థ్యం పెరిగింది. చెరువుల కింద నిర్దేశించిన ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలిగింది. అడవుల పెంపకం చేపట్టడంతో అడవుల శాతం పెరుగుతుంది. అంతేకాకుండా అధికంగా వర్షాలు కురవనున్నాయి. అటవీ శాతాన్ని పెంచేందుకు ఈ పథకం కింద అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నీటి కాలువలను నిర్మిస్తుండడంతో వ్యవసాయానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నర్సరీలను కూడా నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో 20 వేల మొక్కలను, మరికొన్ని గ్రామపంచాయతీలో 40వేల మొక్కలను నర్సరీలో పెంచుతూ హరితహారం కార్యక్రమంలో మొక్కలను నాటుతున్నారు. నర్సరీలు కూడా ఉపాధి పథకం కింద అమలు చేసి ఉండడంతో ఎంతో మంది కూలీలకు ఉపాధి కలుగుతుంది. ఈ పథకం సమర్ధవంతంగా అమలు గాను ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు నూతన పనులకు శ్రీకారం చుట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# చేనేతలకు చేయూత కరువు

మొదటి పేజీ తరువాయి



ప్రభుత్వం ఆదుకోకపోతే భవిష్యత్తులో చేనేత వృత్తి శాశ్వతంగా కళ తె వి ప్ర పోయే ప్రమాదం ఉందని కలత చెందుతున్నారు.

**ఆధునిక యంత్రాలతో పోటీ పడలేక:**

ఉమ్మడి నల్లగొండ జిల్లా చండూరు డివిజన్‌లోనే సుమారు 2వేల మంది జియోట్యాగ్‌లు కలిగిన చేనేత కార్మికులు ఉండగా, సుమారు నాలుగైదు వేల మంది వరకు కార్మికులు ఈ పనిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు.వస్త్రాలను నేయడానికి ప్రభుత్వం గుంత మగ్గా స్థానంలో మర మగ్గాలు నేత కార్మికులకు కొంతమేర అందిస్తున్నప్పటికీ ఆధునిక టిజిటల్ ప్రింట్ యంత్రాలకు పోటీగా కార్మికులు పని చేయలేకపోతున్నారు.కార్మికులకు యమపాశంలా మారిన డిజిటన్ ప్రింట్ వస్త్రాల ఉత్పత్తిని నిలిపివేసేందు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేతమిత్ర త్రిఫ్ట్ పథకాలు కొనసాగించాలి:**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి నేటివరకు డబ్బులు జమ చేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.దీంతోపాటు త్రిఫ్ట్‌పథకానికి సంబందించిన బకాయిలు వెంటనే చెల్లించాలని నేతన్నలు డిమాండ్ చేస్తున్నారు.చేతినిండా పని లేక మూడు పూటలా పని ఉన్నా సరిపడ ఆదాయం లేక పిల్లకు ఒక్కపూట కూడా కడుపు నిండా తిండి పెట్టలేని కుటుంబాలు చాలా ఉన్నాయి.పిల్లలను చదివించడానికి స్తోమత లేక గత్యంతరం లేక అదేపనిలో కొనసాగుతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.ఇలాంటి దుర్భర పరిస్థితులను ఎదుర్కోవడానికి యువత భవిష్యత్తుపై భరోసా లేక చేనేతపై ఆసక్తి చూపక ఇతర రంగాలవైపు ఆకర్షితులు అవుతున్నారు.దీంతో భవిష్యత్తులో చేనేత కళ అంతరించిపోయే ప్రమాదం ఉందని ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో చేనేత రంగం కొనసాగాలన్నా,చేనేత కార్మికుల జీవితాలు మెరుగు పడాలన్నా ప్రభుత్వమే సబ్సిడీపై ముడి సరుకు సప్లై చేయాలని కార్మికులు కోరుతున్నారు.అదేవిదంగా ముడిసరుకు,వస్త్రాలపై విధించిన జిఎస్టీ తక్షణమే తొలగించాలని టెస్కో సంస్థను బలోపేతం చేయాలని,రుణాలను మాఫి చేసి ప్రభుత్వం ప్రస్తుతం అందిస్తున్న పథకాలను కొనసాగించాలిన కోరుతున్నారు.

**ప్రభుత్వం వెంటనే యారన్ డిపోలు ఏర్పాటు చేయాలి:**

**ఏలె శ్రీనివాసులు,చేనేత పరిరక్షణ సమితి కో కన్వీనర్**



ప్రభుత్వమే రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యారన్ డిపోలు ఏర్పాటు చేసి కార్మికులకు 50శాతం సబ్సిడీతో ముడిసరుకు సప్లయి చేయాలి.ప్రతి డివిజన్‌లో టెక్సో కేంద్రాలు ఏర్పాటు చేసి వస్త్రాలను విక్రయించి చేనేత రంగాన్ని ఆదుకోవాలి.

**సంక్షభంనుండి చేనేతను కాపాడాలి: వంగరి శ్రీనివాసులు,మాజి సర్పంచ్ కొండాపురం మండల టిడిపి నాయకులు**



ప్రభుత్వం చేనేత రంగానికి బడ్జెట్ కేటాయించకపోవడం బాధాకరం. మేధావులతో చర్చించి చేనేత రంగాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించాలి.ప్రతి చేనేత కార్మికుడికి 3వేల రూపాయల యారన్ సబ్సిడి చెల్లించాలి,రాష్ట్రంలోని చేనేత కార్మికులందరికీ స్టాండ్ మగ్గాలు అందజేయాలి.60 సంవత్సరాలు పైబడి మరణించిన కార్మికులకు హ్యాండ్లూమ్ కార్పోరేషన్ ద్వారా 5లక్షల బీమా అందజేయాలి.

# తల్లిదండ్రుల్లో మార్పు వచ్చేలా చర్యలు చేపట్టాలి

**నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**





**కట్టంగూర్,జూన్ 13 ప్రభాతవార్త :** ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల పునర్ వైభవానికి కృషి చేస్తూ, సర్కారు బడులపట్ల తల్లిదండ్రులు ఆకర్షితులయ్యేలా, ప్రయివేట్ పాఠశాలలపై మోజును తగ్గించేందుకు విస్రృత చేపట్టాలని నకిరేకల్ శాసనభ్యులు వేముల వీరేశం ఉపాధ్యాయులకు సూచించారు. ఈమేరకు మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా విచే ్చశారు.ఈసందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, ఏకరూప దుస్తులను అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తే ఏడాదికి లక్షల్లో ఖర్చు వస్తోందని, అదే డబ్బును పొదుపు చేస్తే ఉన్నత విద్యాభ్యాసానికి అవసరం వస్తాయని దీనిపై విస్రృతంగా ప్రచారం చేపట్టి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి నాణ్యమైన విద్య లభిస్తోందని, విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఆరోగ్యపరీక్షలు, రాగిజావ, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతి గదుల వంటి ఎన్నో సౌకర్యాలు ఉంటాయని వీరేశం పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎమ్మెల్యే వీరేశానికి పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు జెల్లా ముత్తిలింగయ్య, బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు, మండల విద్యాధికారి మేక నాగయ్య, హైస్కూల్ జిహెచ్‌ఎం అంబటి అంజయ్య, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, నాయకులు గడుసు శంకర్‌రెడ్డి, మాద లింగస్వామి,పెద్ది యాదగిరి, గట్టిగొర్ల సత్తయ్య, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజు, గద్దపాటి దానయ్య, చెరుకు సైదులు, కొంపెల్లి యాదయ్యగౌడ్, చెరుకు యాదగిరి, బుచ్చాల వెంకన్న, రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్,బొడ్డుపల్లి సైదులు, తోటకూర యాదయ్య, ఎడ్ల పెద్ద రాములు, కానుగు శ్రీను, ఐతగోని సైదులు,యర్కల శశిధర్, ఉపాధ్యాయులు ఎం.ఏ.గఫూర్, శ్రీనివాసులు, రాజేందర్, నర్సింహారావులతోపాటు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కూరగాయల మార్కెట్ యార్డు అధ్యక్షునిగా దేప రాజు

చౌటుప్పల్, జూన్ 13 (ప్రభాతవార్త)

చౌటుప్పల్‌లోని శ్రీరామ కూరగాయల మార్కెట్ యార్డు నూతన అధ్యక్షునిగా దేప రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం సమావేశమైన వ్యాపారులు ఈ మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పిల్లలమర్రి జగదీష్, బొబ్బిళ్ల కాలేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా షేక్ మునీర్ పాషా(బాబు), కార్యదర్శిగా యాట రాజు, కోశాధికారిగా అబ్దుల్ రశీద్, సాంస్కృతిక కార్యదర్శిగా పాశం వెంకటేశం, ప్రచార కార్యదర్శిగా కొడాలి దిలీప్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా పిల్లలమర్రి యాదగిరి, నిమ్మల మల్లేశం, గుండ్ల శంకరయ్య, పల్సం రాములు ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా బొబ్బిళ్ల రాజేందర్, పిల్లలమర్రి చంద్రమౌళి, లోకబోయిన



మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా సుంచు వెంకటేశం, పిల్లలమర్రి దామోదర్, పాశం సత్తమ్మ, మల్లేపల్లి అంజమ్మ, గుండ్ల రాజు, బి.మారయ్య, బాలగోని బక్కయ్య, దేవ వెంకులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంను ఘనంగా సత్కరించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ

-ఇద్దరికి తీవ్ర గాయాలు

మునగాల (ప్రభాతవార్త):

గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బరాఖత్ గూడెం శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జమ్మిగగడ్డకు చెందిన అడిదెల సతీష్ రెడ్డి, అడిదెల వినీషలు అక్క తమ్ముళ్ళు నగలు కొనేందుకు కోదాడకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీ కొట్టడంతో తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలవ్వడంతో 108లో సూర్యాపేటకు తరలించినట్లు తెలిపారు. కాగా అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించినట్లు చెప్పారు. గాయపడిన వారి బాబాయ్ వెంకట్ రెడ్డి, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.

## చౌటుప్పల్ మండల ఫంక్షన్ హాల్స్ ఓనవర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



చౌటుప్పల్, జూన్ 13 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మండల ఫంక్షన్ హాల్స్ అసోసియేషన్ సమావేశం గురువారం గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా సుర్కంటి మహేందర్‌రెడ్డి, అధ్యక్షులుగా దాచెపల్లి రాజులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎలమోని ఆగయ్య, ఉపాధ్యక్షులుగా సప్పిడి సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రిక్కల బాలక్రిష్ణారెడ్డి, కార్యదర్శిగా తాళ్లపల్లి సుధాకర్‌రెడ్డి, కోశాధికారిగా పాలగుడు వెంకటేశంలతో పాటు సభ్యులుగా మారుపాకల సైదులుగౌడ్, వినుకొండ సత్యనారాయణ, రిక్కల మహేందర్‌రెడ్డి, పొడుగు భిక్షపతి, పాలకుర్ల గిరి, గుంటూరి సుబ్రమాణ్యం, గట్టు సాయికిరణ్, కగడంచి శ్రీశైలంలు ఎన్నికయ్యారు.

## చిట్యాల మండల వాసికి పిహెచ్‌డి

చిట్యాల రూరల్, జూన్13, (ప్రభాతవార్త):



ఉస్మానియా యూనివర్సిటీ నుండి చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన యువతి పిహెచ్‌డి పట్టా పొందడానికి అర్హత సాధించారు. ప్రొఫెసర్ పి. వెంకటయ్య నేతృత్వంలో మిర్యాల వెంకటేశం కుమార్తె మిర్యాల శ్వేత బిజినెస్ మేనేజ్మెంట్‌లో పిహెచ్‌డి పట్టాను అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన భర్త గంజి సంతోష్ కుమార్‌కు, పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ వెంకటయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల కోసం కూలర్ల ఏర్పాటు

కోదాడ (ప్రభాతవార్త):



స్థానిక మార్కెట్ కార్యాలయంలో రైతుల కోసం మంచినీటి కూలర్లను ఏర్పాటు చేసినట్లు సెక్రటరీ అశోక్ గురువారం తెలిపారు. శనివారం, ఆదివారం అధిక సంఖ్యలో రైతులు పశు విక్రయ కొనుగోలుదారులు సంతకు వస్తున్న క్రమంలో వారికి సౌకర్యాలు కల్పించే దిశగా తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. మంచినీటి కూలర్లను ఏర్పాటు చేసి వాటిని పకడ్బందీగా ఉంచేందుకు ఇనుప ఊచలతో గది నిర్మాణాన్ని చేపట్టి బందోబస్తు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గణిత బోధనకు దరఖాస్తు చేసుకోవాలి

మునగాల (ప్రభాతవార్త):

గణిత బోధనకు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సాయిశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో గణితం బక్షధన సంబంధిత పోస్టుకు ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంఎస్‌సీ.బీఈడీ అర్హత కలిగి అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, జూన్ 13,(ప్రభాతవార్త)

మండలకేంద్రంలోని బి.యన్.గౌడ్ ఫంక్షన్‌హాల్‌లో మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి సోదరుని చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి పద్మ దంపతులు, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్దఎత్తు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.



## పంప్కిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు అభినందనయం

మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్గొండ అర్బన్, జూన్ 13 (ప్రభాతవార్త)

నలగొండ పట్టణంలోని శివాజీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పంప్కిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను గురువారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంప్కిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ స్కూల్ జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. నల్గొండలో మొదటిసారిగా ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేయడం వలన పట్టణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. చిన్నపిల్లలకు మెరుగైన వసతులతో పాటు చిన్నతనంలోనే పాఠశాలను ఆకర్షించే విధంగా పాఠశాలలో ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ హరిన్ మాట్లాడుతూ 2 నుండి 6 సంవత్సరాల పిల్లలకు మా క్యాంపస్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ సెన్సరీ ప్లే, ఫోనెమిక్ అవేర్‌నెస్, విజువల్ పర్సెప్షన్ వయస్సుకి తగిన లెర్నింగ్‌ని అందిస్తున్నామని తెలిపారు. క్యాంపస్‌లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు తరగతులను అందిస్తూ పాఠశాల తర్వాత కార్యకలాపాలను కూడా అందిస్తున్నామన్నారు. శివాజీ నగర్, నల్గొండ పట్టణం చుట్టుపక్కల ప్రాంతాలలోని ఆసక్తిగలవారిని స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, 39 వ వార్డు కౌన్సిలర్ దాసరి సాయికుమార్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి



హాలియా, (ప్రభాతవార్త, జూన్ 13):

అనుముల మండలం కొరివేనిగూడెం గ్రామానికి చెందిన మేరెడ్డి వెంకటరెడ్డి మాతృమూర్తి విజయలక్ష్మి దశ దిన కర్మ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, నడ్డి లింగయ్యయాదవ్, సక్రునాయక్, శ్రీకాంత్‌రెడ్డి, గజ్జలనాగార్జునరెడ్డి, గజ్జల శివానందరెడ్డి, పొలోజు రమేష్‌చారి, కూన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్వామి వారి హుండీ ఆదాయం రూ.57 లక్షలు

నార్కట్‌పల్లి, జూన్ 13 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గత 78 రోజులుగా భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను గురువారం ఆలయ ఆవరణలోని స్వామి వారి వంశీవందవంలో లెక్కించారు.అమ్మవారి హుండీ ఆదాయం రూ.11,38,720/- , గట్టుపైన అమ్మవారి హుండీ ఆదాయం రూ.45,74,380/- మొత్తం రూ.57,13,100/- లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.మహేంద్రకుమార్, దేవాదాయ శాఖ డివిజన్ పరిశీలకురాలు ఎమ్.వెంకటలక్ష్మీల ఆధ్వర్యంలో నిర్వహించిన హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, హెచ్‌డిఎఫ్‌సి నల్లగొండ బ్రాంచి సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-II-ADDL. DISTRICT JUDGE: R.R. DISTGRICT. AT: L. B. NAGAR.

MVOP. No. OF 2023

Between:

Bibha Kumari & Others ...PETITIONER/S

AND

Rabindranath Kumari & others ...RESPONDENTS

1. Rabindranath Sanki, S/o. Achintya Sanki, Aged 35 years, Occ: Business, R/o. H. No.2-194, Rama Lingala Pally, BommalaramaramVill & Mdl, Yadadri District, Telangana State. 508 128. ...RESPONDENTS

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.1) for compensation for Rs.15,00,000/- and the same is posted for your appearance on 18-06-2024. You are advised to appear on 18-06-2024 at 10.30 A.M. before the said court either in person or through an Advocate failing which, the case will be decided Ex-party.

(BY THE ORDER OF THE COURT)

J. THIRUPATHI REDDY
Advocate
H.No.1-9-260, Opp. Govt. Primary School, Kushaiguda Bus stop, Hyderabad-62. 9866 53 8586

# సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలంటూ రైతుల ధర్నా

-రహదారి కోసం పొలాలు ఇస్తే తమ పొలాలకు రహదారి మూసారంటూ ఆవేదన

-తక్షణమే సమస్యను పరిష్కరించాలంటూ రెవెన్యూ అధికారులకు వినతి






**కోదాడ ప్రభాతవార్త:**

ప్రజా ప్రయోజనాల కోసం జాతీయ రహదారులను నిర్మిస్తున్న నేపథ్యంలో ఖమ్మం నుండి జడ్చర్ల వరకు ఏర్పాటు అవుతున్న జాతీయ రహదారి నిర్మాణ నిమిత్తం తమ పంట పొలాలను ప్రభుత్వానికి ఇచ్చిన నేపథనంయలో తమ పొలాలకు మార్గాలను మూసివేశారు. అంటూ రైతులు ధర్నా చేసిన సంఘటన మున్సిపల్ పరిధిలోని తమ్మరబండ పాలెం జాతీయ రధమారిపై గురువారం చోటు చేసుకుంది. ఖమ్మం, కోదాడ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తమ్మర అల్వాపురం మీదుగా దుర్గాపురం వరకు బైపాస్ నిర్మాణం జరిగింది. ఈ క్రమంలో దుర్గాపురం నుండి బండ పాలెం వరకు సర్వీస్ రోడ్డును నిర్మించాల్సి ఉండగా బండపాలెం గ్రామానికి వెళ్లే అవకాశం లేకుండా బ్రిడ్జి నిర్మాణం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు రైతులు మాట్లాడుతూ.. ప్రజా ప్రయోజనాల కోసం జాతీయ రహదారి నిర్మితమవుతుంటే తక్కువ ధరలకే తాము ప్రభుత్వానికి ఇచ్చి వేశామన్నారు. బైపాస్ నిర్మాణంలో సర్వీస్ రోడ్డు కొంతమేర ఏర్పాటు చేయకపోవడంతో రహదారికి ఇరువైపులా గల తమ పంట పొలాలకు వెళ్లడానికి 5 నుండి 6 కిలోమీటర్లు తిరిగి వెళ్ళవలసి వస్తుందని రైతులు వాపోయారు. సర్వీస్ రోడ్డును నిర్మించినట్లయితే తమ్మర, బండ పాలెం, అల్వాలపురం తదితర గ్రామాలకు చెందిన వారు తమ పొలాలకు వెళ్లడమే కాకుండా విజయవాడ, ఖమ్మం, హైదరా బాద్ వెళ్లేందుకు జాతీయ రహదారిపైకి చేరుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. బండపాలెం రోడ్డుకు సర్వీసు రోడ్డు లేనందువల్ల గ్రామంలో గల దేవల్ బాలాజీ దేవాలయానికి మార్గం లేకుండా పోతుందన్నారు. రహదారి నిర్మాణానికి సహకరించిన తమ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్డును నిర్మించాలని రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలను అందజేయడంతో పాటు సదరు బైపాస్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ విషయానికి సంబంధించి స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలకు తెలియజేశామన్నారు. తమ గ్రామాల ప్రజలకు న్యాయం చేసేంతవరకు వివిధ రకాలుగా ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సామినేని నరేష్, సామినేని రమేష్, కనగాల రాధాకృష్ణ, గొట్టెముక్కల హరిప్రసాద్, పోతురాజు హరికృష్ణ, గొట్టెముక్కల కోటి నారాయణ, వేముల దాసు, అలవాల నాగేశ్వరరావు, పసుపులేటి గోవిందు, యర్ర లక్ష్మీనారాయణ, కంబాల అప్పారావు, సన్నె రామకృష్ణ, ఆలేటి వేలాద్రి తదితర రైతులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**నడిగూడెం,జూన్13,ప్రభాతవార్త :**



వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ యాపాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వర్షాలకు పైపులైన్లు లీక్ అయ్యి నీరు కలుషితం అవుతుందని ఈ క్రమంలో తగిన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. కలుషితమైన నీరు త్రాగుతే ప్రజలు అస్వస్థతకు గురయ్యేఅ వకాశం ఉందని అన్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. చిన్న నీటి గుంతలను పూడ్చి నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. మురుగు కాలువలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యఆరోగ్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశుద్ధ్య పనులపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో ఇమామ్, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, వైద్యాధికారులు, మండల ప్రత్యేకాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల ప్రబలకుండా తీసుకునే చర్యలపై సమావేశం

**అనంతగిరి ప్రభాతవార్త:**

గురువారం ఉదయం 11 గంటలకు మండల అధ్యక్షులు చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన రాబోయే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలపై సూర్యాపేట జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశానుసారం గ్రామాలలో సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం అనంతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాబోవు వర్షాకాలం నందు గ్రామాలలో మురికి కాలువల ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలి, దోమల వ్యాప్తి చెందకుండా లార్వా దశలోనే ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. ఈ సమావేశం నందు మండల



స్పెషల్ ఆఫీసర్, మండలంలోని సమస్త గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఏపీఎం, సీసీ పాల్గొన్నారు

## పారిశుద్ధ్య పనుల పరిశీలన

**నడిగూడెం,జూన్13,ప్రభాతవార్త :**



మండలంలోని రామాపురం గ్రామంలో గురువారం తహసిల్దార్ హేమమాలిని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున పారిశుద్ధ్యం నివారణ చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడా చెత్తా చెదారం లేకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ నీటి సరఫరాపై సర్వే చేపట్టారు. పలువురు ఇండ్లకు వెళ్ళి మిషన్ భగీరథ నీరు వస్తుందా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు

**నడిగూడెం,జూన్13,ప్రభాతవార్త :**



ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులు జరుగుతున్న నేపథ్యంలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ప్రధానోపాధ్యాయులు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. నడిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా మసురం శ్రీనివాస్ పది బాధ్యతలు చేపట్టారు. అందరిని కలుపుకుపోతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉపేందర్ పదవి బాధ్యతలు చేపట్టారు. మండలంలోని పలు పాఠశాలలకు నూతనంగా ప్రధానోపాధ్యాయులను నియమించారు. పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**కోదాడ ప్రభాతవార్త:**



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం శ్రీ లక్ష్మీ చైతన్య ఎంటర్ప్రైజెస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఈ కంపెనీలో డిజిటల్ మార్కెటింగ్ ఆపరేటర్లుగా కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినిలు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఎంపిక చేసుకున్న సంస్థ విద్యార్థినులకు రెండున్నర లక్షల వార్షిక వేతనాన్ని చెల్లించే విధంగా ఒప్పందం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థినిలను చైర్మన్ అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ, వివిధ విభాగాల హెచ్ఓడిలు అభినందించారు.

## మండలంలో బడిబాట

**నడిగూడెం,జూన్13,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఇండ్లకు వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు. మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల పథకాల కింద పాఠశాలల్లో పూర్తి సౌకర్యాలు కల్పిస్తున్నందున వినియోగించుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజనంపై పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నందున వినియోగించుకోవాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతున్నందున పాఠశాలల్లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యలమర్తి శౌరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక అవస్థలు పడుతున్న ప్రజలు



-నార్కట్ పల్లి-అద్దంకి రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు
-నిర్లక్ష్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు, హైవే అధికారులు

**వేములపల్లి ప్రభాతవార్త:** అది పేరుకే జాతీయ రహదారి రోడ్డుకు ఇరువైపులా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోవడంతో వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం గ్రామపంచాయతీ ప్రజలు వినియోగించిన మురుగు నీరు రోడ్డుపై ఏరులై పారుతుంది. మురికి మురుగునీటి మీదిగా వెళుతున్న భారీ వాహనాల దాటికి మురుగు నీరు ఏగిసి పడుతుండడంతో అద్దంకి-నార్కట్ పల్లి రహదారిపై ప్రయాణించే ద్విచక్ర వాహన చోదకులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై అనేకసార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ తమను పట్టించుకునే నాధుడే కరువయ్యారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి బుగ్గ బావిగూడెం గ్రామం అద్దంకి- నార్కెట్‌పల్లి రహదారికి అనుకోని ఉంది. రోడ్డు నిర్మాణ సమయంలో రహదారికి ఇరువైపులా అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేసి మురుగునీటిని మళ్లించి పాదచారుల కోసం ప్రత్యేక రహదారి ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారుల అలసత్వం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా నేటి వరకు మురికి కాలువల ఏర్పాటు కార్యరూపం దాల్చడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ నుండి వచ్చే మురుగు నీరు మొత్తం రహదారిపై నుంచి ప్రవహిస్తున్నంతో వేగంగా దూసుకు వస్తున్న భారీ వాహనాల దాటికి మురుగునీరు చిద్రమై రహదారి వెంట ఉన్నటువంటి ఇండ్లపై రహదారిపై ప్రతినిత్యం ప్రయాణించే వేలాది మంది ద్విచక్ర వాహనదారులపై మురుగునీటి బురద పడడంతో దుర్వాసనకు ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాలువ నీళ్లు నిత్యం రహదారిపై ప్రవహిస్తుండగా దీనికి తోడు వర్షాకాలం కావడంతో వర్షం పడిన ప్రతిసారి రహదారి చిన్నపాటి వాగుగా మారిపోయి ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ విషయాన్ని బుగ్గబావిగూడెం గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీలో ఉన్న వివిధ పార్టీల అభ్యర్థులను డ్రైనేజీ ఏర్పాటు ప్రధాన అంశంగా ముందుగా ఉంచుతున్నారు. నాయకులు ఓట్లు వేసుకొని గద్దెనెక్కి మొహం చాటేస్తున్నారు తప్ప మురుగు నీటి కాలువ ఏర్పాటుకు ఎవరో ముందుకు రాకపోగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బుగ్గబావిగూడెం రహదారికి ఇరువైపులా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేసి రహదారిపైకి మురుగు నీరు రాకుండా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆర్‌టిసి బస్సులో మర్చిపోయిన నగదు

- బాధితులకు అందించడంలో పోలీసుల కృషి
- సిబ్బందిని అభినందించిన సిఐ చరమందరాజు


**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 13 ప్రభాతవార్త** ఆర్‌టిసి బస్సులో ప్రయాణిస్తూ రూ.34 వేలు ఉన్న సంచి పోగొట్టుకోగా స్పందించిన పోలీసులు మర్చిపోయిన డబ్బుల సంచిని తిరిగి ఇప్పించిన సంఘటన హుజూర్‌నగర్ పట్టణంలో జరిగింది. హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద నివసిస్తున్న ఆవుల శంభయ్య లక్ష్మి దంపతులు బుడబుక్కల కులానికి చెందిన వీరు భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నా న్నరని తెలిపారు. గత కొని న్నరోజుల క్రితం వీరు పవిత్ర దేవాలయమైన మేడారం భద్రాచలం, వీరభద్రస్వామి ఆలయాల వద్ద భిక్షాటన చేసి సంపాదించిన రూ.34 వేలను ఒక సంచిలో వేసుకొని మిర్యాలగూడ డిపోకు చెందిన ఆర్‌టిసి డీలక్స్ బస్ నెం.టిఎస్ 05 జడ్ 0217 బస్సులో బుధవారం రాత్రి కోదాడ నుంచి హుజూర్‌నగర్‌కు వచ్చి బస్సులో నగదు సంచిని మర్చిపోయారని తెలిపారు. ఈ విషయంలో నైట్



పెట్రోలింగ్ చేస్తున్న ఏఎస్ఐ రమేష్ వెంటనే స్పందించి ఆర్‌టిసి డిపోకు, డ్రైవర్‌కు ఫోన్ చేసి మర్చిపోయిన నగదు సంచిని హుజూర్‌నగర్ స్టేషన్‌కు తెచ్చినట్లు తెలిపారు. కాగా బాధితులకు రూ. 34 వేల నగదు సంచిని ఆవుల శంభయ్య లక్ష్మి దంపతులకు సిఐ చరమందరాజు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ్య, ఏఎస్ఐ బలరాంరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దాతకు సన్మానం

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అజీంపేట గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడకు లేటు లేకపోవడం వల్ల పాఠశాల లోపలికి జంతువులు వచ్చి విద్యార్థులకు ఆటంకం కలిగిస్తుండడంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొప్పాని వెంకటేశ్వర్లు రూ.60వేలతో గేటును తయారు చేయించి గురువారం బిగించారు. మంచి మనసు చాటుకున్న ఆయనను ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

# ఈదురుగాలుల భీభత్సం..... కొట్టుకుపోయిన రేకుల షెడ్డు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



ప్రకృతి భీభత్సానికి హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో వాడికారి రాజేశ్వర్ రావు, వాడికారి బాలకిషన్ లకు చెందిన రెండు ఇండ్లపై రేకులు భారీ ఈదురు గాలులకు కొట్టుకుపోయాయి. ఈదురు గాలులతో కూడిన వర్షానికి గోడలు తడిసి కూలిపోయాయి. ఇంట్లో ఉన్నవారికి ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. గాలి దుమారంతో కురిసిన వాన వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గాలి దుమారంతో కురిసిన వర్షానికి రేకుల షెడ్డు కొట్టుకుపోవడంతో నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు.

## నల్లగొండ వార్త

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు

**గుండాల ప్రభాతవార్త:**



ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ పదోన్నతుల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల గెజిటెడ్ హెడ్మాస్టర్‌గా గంధం చంద్రకళ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా జెడ్‌పిహెచ్ఎస్ పెద్ద పడిశాల ప్రధానోపాధ్యాయులుగా పి.మురళీమోహన్, జడ్పీహెచ్ఎస్ వస్తా కొండూరు ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, జడ్పీహెచ్ఎస్ సుద్దాల ప్రధానోపాధ్యాయులుగా మన్నె అగ్గి రాములు, జడ్‌పిహెచ్ఎస్ సీదారాంపురం ప్రధానోపాధ్యాయులుగా ఏ.పద్మజ, జెడ్‌పిహెచ్ఎస్ వెల్మజాల, ప్రధానోపాధ్యాయులుగా ఎండి.గౌసుద్దీన్, జడ్పీహెచ్ఎస్ అనంతారంక ప్రధానోపాధ్యాయులగా ఎం.పున్నర్వాసులో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల, గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల విద్యాభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు జక్కర్తి రామకృష్ణ, హరిత, జగన్, రవి, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తరుపున రూ.31వేలు ఆర్థిక సాయం అందజేత

**మోత్కూర్ ప్రభాతవార్త:**



అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మహిళా కాంగ్రెస్ కార్యకర్త అన్నెబోయిన ఉమారాణి కుటుంబ సభ్యులకు గురువారం కాంగ్రెస్ పార్టీ తరపున మోత్కూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు రూ.31 వేలు అందజేశారు. భవిష్యత్తులు ఉమారాణి పిల్లల చదువులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండగోని రామ చంద్రు గౌడ్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండిని కలిసిన చేపూరి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణానికి చెందిన బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి సీనియర్ నాయ కులు చేపూరి సత్యనారాయణ గౌడ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కలిసారు. ఈ మేరకు డిల్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన నివాసంలో బండి సంజయ్‌ని కలిసి శాలువాతో సన్మానించారు. కరీంనగర్ నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.




# మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంతం చేయాలి

..ఎమ్మార్పిఎస్

*చండూరు,13జూన్,ప్రభాతవార్త:*

ఉద్యమాల చరిత్ర కలిగిన ఎమ్మార్పిఎస్ 30 సంవత్సరాలు అయిన సందర్భంగా మాదిగ యువతి యువకులను చైతన్యం చేసే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు.చండూరు మండల కేంద్రంలో ఎంఎస్పిఇ జిల్లా సహాయ కార్యదర్శి నలగంటి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగలు పాల్గొని మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాలుగా ఉద్యమం కొనసాగుతుందని,ఈ నేపధ్యంలో ఎన్నో అవమానాలు,అక్రమ కేసులు,నిర్భంధాలను అదిగమించి జాతి భవిష్యత్తు లక్ష్యంగా చేసిన ఉద్యమం దండోరా ఉద్యమమన్నారు.జులై 7న వరంగల్‌లో జరగ బోయే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని



కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు ఇరిగి దుర్గా ప్రసాద్ మాదిగ,ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కురుపాటి శంకర్‌మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల గౌరవాధ్యక్షులు ఆకారం యేసు మాదిగ, ఎమ్మార్పిఎస్ నాంపల్లి మండలఉపాధ్యక్షులు జోగు యాదయ్యమాదిగ, ఎమ్మార్పిఎస్ మర్రిగూడ మండల నాయకులు మైలారం రాజుమాదిగ, ఎంఎస్పీ చండూరు మండల ఉపాధ్యక్షులు పోలె సురేష్‌మాదిగ,ఎమ్మార్పిఎస్ మండల నాయకులు నారపాక శేఖర్,దామర స్వామి, తరి సురేష్‌మాదిగ, పొట్టెపాక శీనుమాదిగ,, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# కురుమతి అబ్బయ్యకు ఘన నివాళి

*చండూరు/గట్టుప్పల్,13జూన్,ప్రభాతవార్త:*



సిపిఎం గట్టుప్పల్ టౌన్ శాఖ సభ్యులు కురుమతి అబ్బయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బండల శ్రీశైలం అన్నారు.అబ్బయ్య దశదిన కార్యక్రమానికి ఆయన హాజరై అబ్బయ్య చిత్రపటానికి ఘనంగా నివాళలుర్పించారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ అబ్బయ్య చిన్ననాటినుండి కూలి పోరాటంలో,రైతు పోరాటంలో అనేక ప్రజా ఉధ్యమాలలో చురుకైన పాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చాపల మారయ్య, మండల కమిటి సభ్యులు కర్నాటి సుధాకర్,ఖమ్మం రాములు, వల్లూరి శ్రీశైలం,మండల నాయకులు కర్నాటి తుకారాం,పెదగాని నరసింహ, టేకుమట్ల కృష్ణ,శ్రీరాముల వెంకటేశం, పర్సబోని యాదగిరి, చిక్కుల సైదులు,ఆకారపు వెంకటేశం, రేవల్లి సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి హోంమంత్రి పదవి ఇవ్వాలి

..నక్క యాదగిరి

*మర్రిగూడ,13జూన్,ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్‌గా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకై బాధ్యతతో వ్యవహరించి అత్యధిక మెజార్టీతో గెలిచేలా కృషి చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వెంటనే హోంమంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ఎలక్ట్రిక్ కాంట్రతాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి డిమాండ్ చేశారు.చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలిపించిన సందర్భంగా కాంట్రాక్టర్ బృందం హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో పార్లమెంటులో ఆయన పోరాటం కీలకమని యాదగిరి అన్నారు. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే రాష్ట్రానికే కాకు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్‌ల



ప్రతినిధి బృందం ఎం.నర్సి రెడ్డి, రాజు మహా రాజ్, నేమాల బెనర్జి ,మాజి జెడ్పీటిసి మేతర్ యాదయ్య,దేవాలయ చైర్మన్ రాపోలు యాదగిరి ,చిట్యాల రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మేలైన విత్తనాలతో సాగు చేసుకోవాలి

– జిల్లా వ్యవసాయ సంచాలకులు జె. రామరావు



**చొప్పదండి ప్రభాతవార్త:** రైతులు మేళైన విత్తనాలతో సాగు చేసుకుంటే పంట దిగుబడి అధికంగా రావడంతో పాటు రైతులు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తారని జిల్లా వ్యవసాయ సంచాలకులు జె. రామరావు ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో రైతు వేదికలో వానకాలంలో సాగు సన్నద్ధం రైతులు ఏ విధంగా చేయాలనే ఆంశంపై వారు రైతులకు అవగాహన కల్పించారు. ఎరువులను మోతాదులో వాడుకోవాలని సేంద్రియ ఎరువులు కూడా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, మండల వ్యవసాయ అధికారి వి.వంశీకృష్ణ, విస్తరణ అధికారి తాళ్లపల్లి సాయిప్రసన్న, పలువురు రైతులు పాల్గోన్నారు.

# అర్థాంతరంగా ఆగిపోయిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

..బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్

..ఆర్డీవోకు వినతి

*చండూరు,13జూన్,ప్రభాతవార్త:*

చండూరు పట్టణంలో అర్థాంతరంగా ఆగిపోయిన రోడ్ల వెడల్పు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం చండూరు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండూరు పట్టణంలో అభివృద్ధిలో భాగంగా రోడ్ల వెడల్పు,డ్రైనేజి పనులు మొదలు పెట్టి పది నెలలు కావస్తున్నా పనులు అసంపూర్తిగా ఆగిపోయాయని,దీనివల్ల వర్షం వచ్చినప్పుడు నీరు డ్రైనేజిలోకి వెళ్లకుండా రోడ్డుమీదే నిలిచి చెరువులను తలపించడమే కాకుండా దుర్గంధం వెదజల్లుతున్నాయని వాపోయారు. అంతేకాకుండా ప్రయాణికులకు, వాహనాలకు ఇబ్బంది కలుగుతుందని రోడ్డు పనుల్లో భాగంగా వేసిన కంకర రాళ్లపై వాహనాలు వెళ్లేటప్పుడు వాహనాలు దెబ్బ తింటున్నాయని, రాళ్లు ఎగిరిపడి ఇతరులు గాయాలపాలయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు.కొన్ని ప్రాంతాలలో డ్రైనేజి నీరు పోకుండా దుర్గంధం వ్యాపిస్తుందని,వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా పనులు చేయడంతో రోడ్లు కొన్ని ప్రాంతాలలో అవకత వకలుగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారన్నారు.తక్షణమే అధికారులు



స్పందించి రోడ్ల వెడల్పు 100 ఫీట్లు ఉండేలా చూడాలని,అవకతవకలకు పాల్పడిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిఎడల పెద్దఎత్తున ఆంధోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమ,రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు,బోడ ఆంజనేయులు, బూతరాజ శ్రీహరి, తడమల్ల శ్రీధర్,సోమ శంకర్,బొబ్బిలి శివ,దుస గణేష్, దోటి శివ,ఈరిగి ఆంజనేయులు, గండు శ్రీకాంత్, బూతరాజు స్వామి, దోటి కిరణ్‌యాదవ్, కటికం నరేష్,చెరుపల్లి కృష్ణ,గండూరి మల్లేష్, సోమ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# చేదబావిలో పడిన వృద్దురాలిని రక్షించిన అగ్నిమాపక సిబ్బంది

*చొప్పదండి ప్రభాతవార్త:*

చొప్పదండి పట్టణంలోని జ్యోతినగర్‌కు చెందిన ఒక వృద్దురాలు ప్రమాదవశాత్తు చేదబావిలో పడిపోగా చొప్పదండి అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ఆ వృద్దురాలిని రక్షించారు. ఈ మేరకు పెంబాల బాగ్యమ్మ తమ ఇంటి సమీపంలోని చేదబావిలో ప్రమాదవశాత్తు జారీ పడిపోయింది. ఈ విషయం అగ్నిమాపక సిబ్బందికి తెల్పడంతో సిబ్బంది జి. రవీందర్, కె. శ్రావణ్‌కుమార్, కొదురుపాక సతీష్, వి. గంగేష్‌లు వృద్దురాలిని బావిలోపటి నుండి తాళ్ల సహాయంతో పైకి తీసి రక్షించారు. వారిని పలువురు అభినందించారు.

# రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సు

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం బోయినిపల్లి, రామన్నపేట, స్ధంభంపల్లి, కోరెం, నీలోజిపల్లి, కొత్తపేట గ్రామాలలో రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీదేవి, రవళి, సాహితిలు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం పత్తి పంటను సాగు చేసే రైతులు ఇప్పుడు నమోదైనా వర్షాపాతానికి తొందరపడి విత్తనాలు పెట్టకుండా కనీసం 60ఎంఎం ల వర్షపాతం నమోదు అయిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. తొలకరి వర్షాలకు భూమిలోని ఉష్ణోగ్రత పూర్తిగా తగ్గదని, అందువల్ల పెట్టిన విత్తనాలు సరిగ్గా మొలకెత్తవు కావున రైతులు ఒక మోస్తారు వర్షపాతం కురిసిన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలు పెట్టాలని, పత్తిలో అంతర పంటగా కందులు వంటివి సాగు చేయడం వల్ల మంచి లాభాలుంటాయని, పత్తి పంటను బోజెల పద్ధతిలో నాటుకోవడం వల్ల మురుగు నీటిని సులభంగా బయటికి వెళ్ళగొట్టవచ్చని అన్నారు.

# కార్పొరేట్ స్థాయి విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు




**నార్కట్‌పల్లి, జూన్ 13 ప్రభాతవార్త**

కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందజేయడానికి ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ నర్సింహ్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఉపాధ్యాయులు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ప్రభుత్వ బడి అంటేనే ప్రజల బడి అన్నారు.అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను అందజజేశారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,మాజి జడ్‌పిటిసి సత్తయ్య, నాయకులు సట్టు సత్తయ్య, పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, మండల అధికారులు , ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న ప్రయివేటు వెంచర్

**నార్కట్‌పల్లి, జూన్ 13 ప్రభాతవార్త**



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని ఇందిరా నగర్ కాలనీ ప్రక్కనే ఉన్న వ్యవసాయ భూమిని 15 సంవత్సరాల క్రితం రియల్టర్లు వెంచర్లుగా మార్చి ప్లాట్లుగా అమ్మినప్పటికి సదరు వెంచర్ యజమాని మరియు ప్లాట్‌లు కొనుగోలు చేసినవారు కూడా కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో పెద్ద పెద్ద చెట్లు పెరిగి విషపూరిత సర్పాలకు, దోమలకు ఆనవాలంగా మారి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులకు మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా పట్టించుకోకపోవడంతో వైద్య ఖర్చులకే ఆర్థికంగా నష్టపోతున్నామని ప్రజలు వాపోతున్నారు.వెంచర్ యజమాని మరియు భూములు కొనుగోలు చేసిన వారు ఎవ్వరో కూడా తెలియకపోవడం గమనార్హం.

# సీనియర్ జర్నలిస్టు నాగేందర్‌మృతి

### -రూ.6వేలు ఆర్థిక సహాయం

**వేములపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన జేరిపోతుల నాగేందర్ గతంలో వార్త తెలుగు జాతీయ దినపత్రికతో పటు వివిధ పత్రికలలో విలేకరిగా పనిచేశారు. కాగా ఇటీవల అనారోగ్యానికి గురై గురువారం మృతిచెందాడు. నాగేందర్ మృతదేహాన్ని గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంసభ్యులను పరామర్శించి రూ.6వేల నగదు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామపంచాయతీల అభివృద్ధికి సలహాలు, సూచనలు అందించిన నాగేందర్ అకాల మృతి గ్రామానికి తీరని లోటన్నారు.



### -నాగేందర్ మృతిపట్ల టీయూడబ్ల్యూజే సంతాపం

సీనియర్ జర్నలిస్టు నాగేందర్ అకాల మరణం కుటుంబసభ్యులకు తీరనిలోటు అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే) సీనియర్ నాయకులు దాస్ మాతంగి, (టీయూడబ్ల్యూజే) మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు గుడుగుంట్ల సుందర్, ప్రధాన కార్యదర్శి షేక్ మౌలాలిలు అన్నారు. గురువారం వేములపల్లి మండల మొల్కపట్నం గ్రామంలోని జేరిపోతుల నాగేందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా జెర్రిపోతుల నాగేందర్ మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు జర్నలిస్టు సంఘాల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

# న్యాయవాద వృత్తితో పేదలకు న్యాయం అందించాలి

### – జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 13 ప్రభాతవార్త**

నా ్యయవాద వృత్తితో నవతరం యువ న్యాయవాదులు పేదలకు న్యాయం అందించేలా కృషి చేయాలని హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ కోర్టులో నూతన అడ ్వకేట్‌గా వచ్చిన జుట్టుకొండ సంధ్య పరిచయ కార్యక్రమం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జకు ౖల వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజంలో న్యా యవాద వృత్తి కత్తి మీద సాములా మారిందని అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే న్యాయవాద వృత్తిలో రాణించవచ్చున్నారు. సమాజంలో న్యాయవాద వృత్తికి ప్రత్యే క గుర్తింపు, గౌరవం ఉందన్నారు. సమాజంలో మంచి మార్పు కోసం న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బార్‌అసోసియేషన్ ఉపాధ్యక్షులు జకు ౖల నాగేశ్వరరావు, జాయింట్ కార్యదర్శి నాగేష్ రాథోడ్, న్యాయవాదులు నట్టె సత్యనారాయణ, గోపాలకృష్ణమూర్తి, నారాయణరెడ్డి, సైదులు, సత్యనారాయణ, కాల్వ శ్రీనివాసరావు, సైదాహుస్సేన్, కొట్టు సురేష్, నాగార్జున, నాగేంద్ర, రాములు, నాగూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

**కేతేపల్లి, జూన్ 13, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం భీమవరం గ్రామంలో మాజీ రాజ్యసభ సభ్యులు సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం కేతేపల్లి మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మరియుగ్రామ పార్టీ కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిముల వెంకన్న, గుడుపూరి వెంకన్న, గుణగంటి నాగరాజు, కోట ముత్తయ్య, నెమ్మది పవన్, కోట సతీష్, సాగర్, బోయ యాదయ్య, కోట వీరయ్య, నాగేంద్రబాబు, కటకం మనోహర్, చిముల రవి, సతీష్, నెమ్మాది సత్యం, బాలకృష్ణ, పజ్జూరి విష్ణు, సయ్యద్ కరీం, ఫరీద్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందించిన రిటైర్డ్ ఉపాధ్యాయిని

**కేతేపల్లి, జూన్ 13, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయిని పి. లీల తాను పనిచేసిన పాఠశాలకు ప్రింటర్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, యంపిడివో బి. శ్రీనివాస్‌రావులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందించడం అభినందనీయమని, పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని అన్నారు. ప్రధాన ఉపాధ్యాయుడు నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బడిబాట కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నార్కట్‌పల్లి, జూన్ 13 ప్రభాతవార్త** మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో చేపట్టనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర రోడ్డు మరియు భవనాల మరియు సినిమాటోగ్రఫి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంతో కలిసి పాల్గొననున్నారని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఒక ప్రకటనలో తెలిపారు.అన్ని మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలు : ఎమ్మెల్యే వేముల



చిట్యాల, జూన్ 13, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ విద్యాలయాలకు ధీటుగా కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యా ఫ్యాకల్టీలో అందుబాటులో లేనట్లయితే తన సొంత ఖర్చులతో ప్రైవేట్ ఫ్యాకల్టీని ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలోని ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కౌన్సిలర్లు తమ వంతుగా ప్రతి ఒక్కరూ ఐదుగురు చొప్పున విద్యార్థులను ప్రభుత్వపాఠశాలలో చేర్పించాలని సూచించారు. తద్వారా ప్రభుత్వ పాఠశాల బలోపేతమవుతాయని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు నిరంతరం కృషి విద్యార్థులను ఉన్నతవంతులుగా చేయడంలో తమ వంతు పాత్రను పోషించాలని వారికి సూచించారు. ఇంతకుముందు స్థానిక కౌన్సిలర్ రెముడాల లింగస్వామి ఎమ్మెల్యే వేముల వీరేశం, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డిలను శాలువాలతో సన్మానించారు. ఎంఈఓ నరసింహా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, తహశీల్దార్ కృష్ణ, సిఐకె నాగరాజు, ఎస్ఐ సైదాబాబు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఎలిమినేడు సింగిల్ విండో చైర్మన్ రఘుమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రా మోహన్‌రెడ్డి పోకల దేవదాసు, మారగోని ఆంజనేయులు గౌడ్, కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, ఏర్పుల పరమేష్, సాగర్ల గోవర్ధన్, సిలివేరు శేఖర్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, ఎద్దులపురి కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, బాదం బిక్షపతి పాల్గొన్నారు.

# పిచ్చి కుక్కల స్వైరవిహారం.. 15మందికి గాయాలు







**– డాక్టర్, సిబ్బంది అందుబాటులో లేరని జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు**

మిర్యాలగూడ, జూన్ 13 ప్రభాతవార్త : మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలంలోని ఎర్రనాముకాలనీ, తాళ్లవీరప్పగూడెం గ్రామాల్లో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేశారు. దాదాపు 15మందిని గాయపరిచాయి. చికిత్స కోసం ప్రాథమిక అసుపత్రికి వెళితే అక్కడ డాక్టర్, సిబ్బంది లేకపోవడంతో సకాలంలో వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడ్డామని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై జిల్లా ఇంచార్జి వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తికి నేరుగా ఫిర్యాదు చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. దామరచర్లలోని ఎర్రరాముకాలనీలో తొలకరి జల్లులు కురవడంతో బుధవారం వీధి కుక్కలు విచిత్రంగా ప్రవర్తిస్తూ కనబడిన వారిపై దాడి చేశాయి. ఈ దాడుల్లో 8మందిని గాయపరిచాయి. బాధితులు వెంటనే స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వెళ్లగా వైద్యుడు, సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడ్డాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అక్కడికి చేరుకున్న కొందరు యువజన నాయకులు ఫోన్ ద్వారా వైద్యుడికి సమాచారం అందించగా రాత్రి 8గంటల తర్వాత అసుపత్రికి చేరుకొని చికిత్స చేశారని వాపోయారు. పేరుకు 24గంటల అసుపత్రిగా ఉన్న దామరచర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సిబ్బంది అందుబాటులో లేకుండా ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా జిల్లా వైద్యాధికారికి సమాచారం అందించగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళ్యాణచక్రవర్తి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవిలు దామరచర్ల అసుపత్రికి రాగా డాక్టర్, సిబ్బంది నిర్లక్ష్యంగా వైఖరిపై ఆయనకు బాధితులు గోడు వెళ్ళబుచ్చుకున్నారు. యువజన నాయకులు వ్రాతపూర్వక ఫిర్యాదు చేశారు. వారిలో షేక్ సుబాని, కె.రాజేష్, వి.రాంబాబు, ఎ.మాలు, సత్యనారాయణ, మహేష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సామేల్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్**



తుంగతుర్తి, జూన్ 13 ప్రభాతవార్త: తుంగతుర్తి దళిత ఎమ్మెల్యే మందుల సామేల్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మందుల సామేల్ టికెట్ తెచ్చుకుని అనతి కాలంలో సుమారు 52వేల పైచిలుకు మెజార్టీతో ఘన విజయం సాధించాడు. అనంతరం జరిగిన ఎంపీ అంతకన్నా ఎక్కువగా ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడి రెండు లక్షల 22వేల మెజార్టీతో ఘన విజయం సాధించడంలో తుంగతుర్తి నియోజకవర్గం ఏకంగా 70వేల మెజారిటీ సాధించింది. ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 18వేల పైచిలుకు మెజార్టీ సాధించడంలో ఎమ్మెల్యే ఎంతో కృషి చేశాడని కొనియాడారు. గతంలో టీఆర్ఎస్ పార్టీలో ఉండి చీకటి ఒప్పందాలతో ఇసుకమాఫియా చేసినటు వంటి స్వార్థపరులు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి, నియోజకవర్గానికి అభివృద్ధి పనులు చేస్తున్న దళిత ఎమ్మెల్యే మందుల సామేల్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. వ్యక్తిగత ఇబ్బందులు ఉంటే కూర్చొని మాట్లాడుకోలే తప్ప పార్టీకి నష్టం కలిగించే విధంగా వాట్సప్ సృష్టించి ఇష్టా రాజ్యాంగం రాసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం భావ్యం కాదని హెచ్చరించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎటువంటి సమస్యలు వచ్చిన కూర్చొని పరిష్కరించుకోవాలని కోరారు. హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నియోజకవర్గం అభివృద్ధిలో ఉమ్మడి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ నాయకత్వంలో నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం పనులు నిర్వర్తిస్తున్నారని, విమర్శలకు తావు లేదని, అభివృద్ధి మా లక్ష్యమని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐకమత్య ంగా పనిచేసి అధిక సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒరుగంటి సత్యనారాయణ, ఓబీసీ సెల్ నాయకులు రుద్ర రామచంద్రు, నల్లు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న, కటకం సూరయ్య, కొండరాజు ఉప్పుల రాంబాబు యాదవ్, బొంకూరి సుమన్, బొంకూరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు



యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఎర్రవరం వ్యవసాయ క్షేత్రంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు ఒగ్గు మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు కర్రే లింగం, ఒగ్గు శ్రీకాంత్, గవ్వల నవీన్, కర్రే చింటూ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



యాదగిరిగుట్ట ప్రభాత వార్త: యాదగిరిగుట్ట పట్టణంలోని గోశాల పాఠశాలలో యాదగిరిగుట్ట పట్టణ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని స్కూల్ విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, యూనిఫార్మ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అజయ్ కుమార్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఎస్ఎంసీ చైర్మన్ స్కూల్ యొక్క ఉపాధ్యాయులు, మున్సిపాల్ స్టాఫ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ దండు కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన మల్లెపాక సాయిబాబా



తుంగతుర్తి, జూన్ 13 ప్రభాతవార్త: సూర్యాపేట జిల్లా బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా రాజ్‌భవన్‌లో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఈ క్రమంలో తుంగతుర్తి మండల ప్రజల యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటు మండలంలోని సమస్యల గురించి ఆరాదీసినట్లు తెలిపారు.

# పాఠశాల భూమి ఆక్రమణ

**అడ్డుపడిన వారిపై భౌతిక దాడి**

నార్కట్‌పల్లి, జూన్ 13 ప్రభాతవార్త : మండలంలోని అమ్మనబోలు గ్రామ పంచాయితీ పరిధిలోని పెరుమాండ్ల బావి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన భూమిని కొందరు ఆక్రమణదారులు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని వారిని అడ్డుకోడానికి వెళ్ళిన తమపై ఆక్రమణదారులు భౌతిక దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.పాఠశాలకు చెందిన భూమిని ఆక్రమించకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే ఆంజనేయులును సన్మానించిన శివకుమార్

నార్కట్‌పల్లి, జూన్ 13 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలుగుదేశం పార్టీకి చెందిన వినుకొండ నియోజకవర్గ శాసన సభ్యులు జీవి.ఆంజనేయులు గురువారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీనిధి రెస్టారెంటుకు విచ్చేసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా రెస్టారెంటు యజమాని మారగోని శివశంకర్ గౌడ్ ఆయనను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# అధిక ఫీజులు నియంత్రించాలి

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

*మిర్యాలగూడ, జూన్ 13 ప్రభాతవార్త*

అడ్మిషన్ ఫీజుల పేరిట ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక మొత్తాలను నియంత్రించాలని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్తిరుమలగిరి అశోక్ అన్నారు. గురువారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ విద్య పేరుతో కార్పొరేట్ సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండిలక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాలలో చేరే విద్యార్థి నుండి అడ్మిషన్ ఫీజుపేరిట రూ.3,500లు వసూలు చేయడం దోపిడికి నిదర్శనమన్నారు. టెస్ట్ బుక్స్, యూనిఫామ్ పేరిట పెద్ద మొత్తంలో



డబ్బులు విద్యార్థుల తల్లిదండ్రులనుండి వసూలు చేస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలకల మురళీయాదవ్, అర్దపూడి శ్రీనివాస్, సిద్దంరాజు, నరేష్, గంగాధర్, హరిగౌడ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభకనబర్చి జాతీయస్థాయికి ఎదగాలి

*మిర్యాలగూడ, జూన్ 13 ప్రభాతవార్త*

క్రీడాకారులు పోటీల్లో ప్రతిభకనబర్చి రాష్ట్ర,జాతీయస్థాయికి ఎదగాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్మాలోతు దశరథనాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ధనావత్ తిరుపతినాయక్లు కోరారు. మిర్యాలగూడ మండలం జంకుతండాలో భగత్సింగ్ యూత్ అధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి గురువారం బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొందిన మణికంఠవారియర్స్ జట్టుకు రూ.30వేల నగదు, ద్వితీయ బహుమతి భగత్సింగ్ యూత్కు రూ.25వేల నగదు, 3వ బహుమతి పొందిన భగత్సింగ్ టీమ్కు రూ.15వేల నగదుతో పాటు షీల్డ్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్రవీందర్, మక్లనాయక్, బిచ్చునాయక్, పాండు, మహేందర్, భగవాన్,



మంగ్యానాయక్, మోతీలాల్ క్రీడాకారులు దీవకార్, నరేందర్, మహేందర్,రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శికి ఘన నివాళులు


*రాజాపేట ప్రభాతవార్త:*



రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ సంస్కరణ సభ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వరనంయలో గురువారం బషీర్ ప్రెస్ క్లబ్లో జరిగింది. ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా రైస్ సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లురి రాజయ్య, రాజాపేట మండల రైతు సంఘం అధ్యక్షులు ఒగ్గు కరుణాకర్, యాదగిరిగుట్ట మండల రైతు సంఘం అధ్యక్షులు బోదాసు స్వామి, భువనగిరి మండల రైతు సంఘం నాయకులు సోమన ఐలయ్య, వెంకట్ రెడ్డి, నర్సింలు పాల్గొన్నారు. ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. రైతుల అకౌంట్లో రైతుబంధు సహాయాన్ని జమ చేయాలని కోరారు. నకిలీ విత్తనాలను, ఎరువులను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ తీర్మానం చేశారు.

## ఫెన్సింగ్ కడీలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన బిచ్చాల సత్తమ్మకు చెందిన సర్వే నెంబర్ 173లో ఉన్న ఒక ఎకరం భూమి ఫెన్సింగ్ కడిలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు గురువారం తెలిపారు. భర్త బిచ్చాల బాలయ్య సాదా బైనమా ద్వారా 1088లో కొనుగోలు చేసినట్లు, తహసిల్దార్ కార్యాలయం ద్వారా ఆంధ్రప్రదేశ్ పాస్ బుక్కులు చేసుకున్నట్లు, కాస్తు, ఖబ్జా తామే ఉన్నట్లు, ధరణి ద్వారా దరఖాస్తు చేసినట్లు వివరించారు. అట్టి కాగితాలు విచారణలో ఉన్నవని, ఖాస్తు కబ్జాలో ఉన్న భూమిలోకి పాత పడ్డదారులు మహమ్మద్ యాకూబ్, మహమ్మద్ షబానా అనే ఇద్దరు వ్యక్తులు కొంతమందిని పిలిపించి తమ పొలం చుట్టూ ఉన్న కడిలను ధ్వంసం చేశారని, తమనే బెదిరిస్తున్నారన్నారు. తమ భర్త సంపాదించిన ఆస్తి అక్రమంగా తీసుకుంటే తమకు చావు తప్పదని, న్యాయం చేయాలని కోరుతూ పొలంలో కడీలు పగల గొట్టిన వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రేపు విజేత కళాశాలలో జాబ్మేళా ప్రిన్సిపల్ ధనుంజయ

*మిర్యాలగూడ, జూన్ 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని విజేత కళాశాలలో ఈనెల 15న జాబ్మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ తెలిపారు. ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ ఎంఎస్ఎన్ లేబోరేటిస్ అధ్వర్యంలో జాబ్మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. అసక్తి గల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చిత్రపటాన్ని అందజేసిన ఇంజ మహేష్

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల జర్నలిస్టు ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య మాతృమూర్తి, తిప్పారం పార్వతమ్మ 6వ తేదీన మరణించగా గురువారం స్వగృహమైన కొమురవెల్లి మండలంలోని రాం సాగర్కు వెళ్లి కుటుంబాన్ని ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజ మహేష్ పరామర్శించి, మనోధైర్యాన్ని ఇచ్చి మాతృమూర్తి తిప్పారం పార్వతమ్మ చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు కోయ బాలరాజు, పాకనాటి కొండల్, కోందూరి వెంకటయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎంగా రమాదేవి

*ఆలేరు ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘ నాథపురం జడ్పిహెచ్ఎస్ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎంగా విధ ులు నిర్వహిస్తున్న ఆలేరు పట్టణానికి చెందిన కోడం రమాదేవి ఆలేరు మండలం టంగుటూరు జెడపిహెచ్ఎస్ హెడ్మాస్టర్గా నియామకం అయ్యారు.




## బాధిత కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం,13జూన్,ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన బైరం వెంకటేశ్వర్లు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఏఎంసి మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన వెంట బైరం కృష్ణ,డాల్ నర్సింహ, ఎల్లయ్య,శంకర్రెడ్డి,నర్సింహ,రవి,అశోక్,తదితరులు ఉన్నారు.

## ఘనంగా బడుగుల జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ, జూన్ 13 ప్రభాతవార్త*



మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదినోత్సవ వేడుకలను గురువారం మిర్యాలగూడ బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్యాదవ్ అధ్వర్యంలో కేక్కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అంగోతు లలితహతీరాంనాయక్, యువజన అధ్యక్షులు యర్రమళ్ల దినేష్, బిఆర్ఎస్ నాయకులు తలకొప్పుల సైదులు, జెట్టి లింగయ్యయాదవ్, రామ్సింగ్, దస్రూ, వీరయ్య, కట్టెబోయిన శ్రీనివాస్యాదవ్, అంజి, నక్కా రాము, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ల అధ్వర్యంలో నిరసన

*మిర్యాలగూడ, జూన్ 13 ప్రభాతవార్త*




నల్లగొండ జిల్లా సంస్థానారాయణపురం మండలం పుట్టపాలకు చెందిన ఫోటోగ్రాఫర్ లింగస్వామిపై జరిగిన దాడికి నిరసనగా మిర్యాలగూడ ఫోటోగ్రాఫర్యూనియన్ అధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించిన అనంతరం నిరసన వ్యక్తం స్థానిక టూటౌన్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్పై దాడి చేసిన బొల్లేపల్లి రాఘవేంద్ర, పురుషోత్తంలను చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫోటో వృత్తిలో కెమెరాలతో మాత్రమే ఫోటోలు తీస్తామని, సెల్ఫోన్లో ఇతరులు ఫోటోలు తీయమన్నారు. ఈ కార్యక్రమంలో పురం జానయ్య, గంధం నాగరాజు, నాగార్జున, వసంతచారి, పురం వంశీ, ప్రవీణ్కుమార్, కట్టా సంతోష్రెడ్డి, నోముల శ్రీను, పందిరి లక్ష్మణ్, చక్రీ, అంజనేయులు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా విక్రయిస్తే చర్యలు తప్పవు

గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త

గుడుంబా తయారు చేసినా, విక్రయించినా సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని గూడూరు ఎస్ఐ సిహెచ్ నగేష్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గుడుంబా దాడుల్లో భాగంగా గూడూరు మండలంలోని పులిసింగ్‌తండా, చిర్రకుంటతండాలలో కూడా పోలీసులు గుడుంబా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా తాండావాసులను సమావేశ పరచిన ఎస్ఐ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. దాడులు సందర్భంగా 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడంతో పాటు అమ్మకాల కొరకు కాచి సిద్దంగా ఉంచిన 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. ఇందుకు భాధ్యులైన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో గూడూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



**కొత్తగూడ మండలంలో....**

కొత్తగూడ మండలంలో కూడా అక్కడి ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో గురువారం గుడుంబా దాడులు నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి, రౌతుగూడెం గ్రామాలలో ఈ గుడుంబా దాడులు నిర్వహించడం జరిగిందని, ఆయా గ్రామాల్లో గుడుంబా కాచేందుకు సిద్దంగా ఉంచిన 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇందుకు భాధ్యులైన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఫలితాల ప్రగతి అభినందనీయం

గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం హర్షణీయమని, ఇందుకు గురుకులం ప్రత్యేకాధికారి సునిత చేస్తున్న కృషి అభినందనీయమని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య అన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం జరిగిన తుడుందెబ్బ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత విద్యా సంవత్సరంలో ఈ గురుకులం నుండి ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి గురుకులానికి మంచి పేరు తెచ్చారన్నారు. గురుకులం అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రగతికి గురుకులంలో ప్రత్యేకాధికారి, సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గురుకులం అభివృద్ధిలో తాముకూడా పాలుపంచుకుంటామన్నారు. అదేవిధంగా తప్పుడు ధృవపత్రాలతో అధికారులను తప్పుదోవ పట్టించి గురుకులంలో గత కొన్నేళ్లుగా ఉద్యోగం



చేస్తున్న ఉద్యోగిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, ఆ ఉద్యోగిని విధుల నుండి తొలిగించాలని కూడా ఆయన డిమాండ్ చేసారు. అధికారులు వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోని పక్షంలో తుడుందెబ్బ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో బత్తుల రామన్న, పూనెం యాకయ్య, ఈసం గణేష్, పూనెం మునేందర్, చిన్నవీరస్వామి, సురేష్, చంద్రం, లోకేష్, రాజు, సాయి, వరుణ్ పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

### రూ.10.44 లక్షల ఆదాయం

గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త

గూడూరులోని ఎక్సైజ్ స్టేషన్‌లో గురువారం వాహనాల బహిరంగ వేలం నిర్వహించారు. ముందుగా ప్రకటించిన విధంగా ఈ వాహనాల వేలాన్ని ఎక్సైజ్ అధికారులు నిర్వహించగా గూడూరు, నర్సంపేట, భూపాలపల్లి, మహబూబాబాద్, హన్మకొండ ప్రాంతాల నుండి తరలివచ్చిన పలువురు వేలంలో పాల్గొన్నారు. వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.10.44 లక్షల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గత సంవత్సర కాలంగా నల్లబెల్లం, గుడుంబా అక్రమరవాణాకు సంబంధించి నమోదైన వివిధ కేసులలో సీజ్ చేసి ఉంచిన వాహనాలను దశలవారీగా బహిరంగవేలం వేస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఒక లారీ, వ్యాన్, టాటా మాక్సీ మేతో పాటు పలు ద్విచక్రవాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి



కిరణ్ సమక్షంలో జరిగిన ఈ బహిరంగ వేలం ప్రక్రియలో 29 వాహనాలు వేలం ద్వారా పాటదారులు కొనుగోలు చేయగా వాటి అమ్మకం ద్వారా రూ. 8.88 లక్షలు, జిఎస్‌టి రూపంలో రూ. 1.56 లక్షల ఆదాయం ప్రభుత్వానికి సమకూరినట్లు సిఐ తెలిపారు. ఈ బహిరంగ వేలంలో ఎస్ఐ రాజేశ్వరి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవెన్యూ ప్లాంటేషన్, సెంట్రల్ మీడియస్‌లపై శ్రద్ధ వహించండి

**అవెన్యూ ప్లాంటేషన్, సెంట్రల్ మీడియస్‌లపై శ్రద్ధ వహించండి**

**బల్దియా పరిధిలో విరివిగా మొక్కలు నాటాలి**

**ఉద్యానవన విభాగ అధికారులతో సమావేశం**

**నగర మేయర్ గుండు సుధారాణి**

పోచమ్మ మైదాన్, జూన్ 13, ప్రభాతవార్త

అవెన్యూ ప్లాంటేషన్ సెంట్రల్ మీడియన్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగర మేయర్ గుండు సుధారాణి హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఉద్యాన వన విభాగ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలంలో గ్రేటర్ వరంగల్ పరిధిలో విరివిగా మొక్కలు నాటటడంపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచనల మేరకు లక్ష వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బల్దియా పరిధిలో మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని మేయర్ అన్నారు. మంత్రి కొండా సురేఖ ప్రత్యేకంగా హెచ్ఎండిఎ, అటవీ శాఖల ద్వారా హైదరాబాద్ నుంచి పెద్దమొక్కలు జిడబ్ల్యుఎంసికు కేటాయించారని, వాటిని నగరంలో ఉన్న ప్రధాన రహదారుల్లో నాటేలా ప్రణాళికలు ప్రకారం ములుగు, నర్సంపేట, కడిపికొండ, నాయుడు పెట్రోల్ పంపు, చింతల్ వైపు మార్గాలతో పాటు కడిపికొండ ప్రాంతంలో మీడియన్‌లలో అవెన్యూ మొక్కలు పెంచేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు పండ్ల, పూలమొక్కలతోపాటు సరస్వతి ఆకు, కరివేపాకు, హైబ్రీడ్ గులాబీ వంటి మొక్కలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆ మొక్కలను బల్దియా నిర్వహిస్తున్న 8 నర్సరీల్లో పెంచాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో విస్తృతంగా మొక్కలు నాటి నగరాన్ని పచ్చదనంతో కళకళలాడే నగరంగా

## చికిత్స పొందుతూ ఉపాధి కూలి మృతి

### -పరామర్శించిన ఎంపీడీవో జయశ్రీ

చిట్యాల, జూన్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రం శివారు వెంకట్రావుపల్లి(సి) కి చెందిన గోలా ౨ండ సరోజన అనే మహిళ ఉపాధి పనులకు వెళ్ళి అస్వస్థకు గురైంది. చికిత్స పొందుతూ గుం^వా రం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### -జూన్ 19న ఆర్టీసి ఉద్యోగుల మౌన ప్రదర్శన

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆర్టీసి ఉద్యోగులకు 2013 వేతన సవరణ బకాయిల బాండ్ల డబ్బులు చెల్లించేందుకు ముఖ్యమంత్రి బహిరంగంగా ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లో కొత్తబస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో 20081 కోట్ల చెక్కును విడుదల చేయడం జరిగింది. కానీ అందులో నుండి కేవలం 81 కోట్లు మాత్రమే విడుదల చేసి నాలుగు నెలలు దాటినప్పటికి నేటికి మిగతా 200 కోట్లు సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేయకపోవడం వారికి హోదకు అవమానం అని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈ.వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం 281 కోట్లకు గాను కేవలం 81 కోట్లు మాత్రమే ఆర్టీసికి ఇచ్చినందున యాజమాన్యం అట్టి డబ్బులను కేవలం డ్రైవర్లకే చెల్లించి సర్దుబాటు చేయటం వలన మెజార్టీ ఉద్యోగులకు 2013 బాండ్ల డబ్బులు చెల్లించకపోవడం వల్ల తీవ్ర అసంతృప్తి అసహనాలతో ఉన్నారు. కావున ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే స్పందించి మిగిలిన ఉద్యోగులందరికీ తక్షణమే బాండ్ల డబ్బును చెల్లించాలని, లేనియెడల ఈ నెల 19న బుధవారం రోజులన హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ మహాత్మ గాంధీ విగ్రహం వద్ద మౌన సందర్శన ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతామని తెలియజేశారు. ఆర్టీసీ కార్మిక వర్గమంతా అధిక సంఖ్యలో ఈ మౌన ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపాయిస్ యూనియన్ పిలుపునిస్తుందని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న ఒక ప్రకటణలో తెలియజేశారు.

## వాహన మరమ్మత్తుల నిర్వహణ రిజిస్టర్ పరిశీలన

### నగర మేయర్ గుండు సుధారాణి

పోచమ్మ మైదాన్, జూన్ 13, ప్రభాతవార్త




బల్దియాకు సంబంధించిన వాహనాల మరమ్మత్తు పనుల్లో వేగం పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హన్మకొండలోని బాలసముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వాహన షెడ్డును గురువారం మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వాహనాలకు కొనసాగుతున్న మరమ్మతుల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతుల కోసం షెడ్డుకు వచ్చే వాహనాలను జాప్యం చేయకుండా ఎప్పటికపుడు మరమ్మతు చేసి పంపించాలని సూచించారు. వాహన షెడ్డులోకి వచ్చే వాహనాల మరమ్మతులు నమోదు రిజిస్టర్‌ను మేయర్ పరిశీలించి నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ మూలంగా 44 వాహనాల మరమ్మతుల్లో కొంత జాప్యం జరిగిందని, ప్రస్తుతం కొనసాగుతున్నాయని అధికారులు మేయర్‌కు వివరించారు. వాహనాలు లేని కారణంగా శానిటేషన్‌పై ప్రభావం ఉంటుందని, అందుచేత పనులు త్వరగా పూర్తి చేయాలని మేయర్ సూచించారు. స్మార్టు సిటీ పథకంలో భాగంగా వాహన షెడ్డులో ఏర్పాటు చేయనున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనులు ఇప్పటికే పూర్తి అయినప్పటికీ అంతర్గతంగా సిసిరోడ్ల నిర్మాణ పనులు ఎన్నికల కోడ్ వల్ల పెండింగ్‌లో ఉన్నందున వెంటనే పూర్తి చేయాలన్నారు. ట్రాన్స్ఫర్ స్టేషనన పని చేసే స్థితిలోకి తీసుకు రావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సంజయ్ కుమార్, డిఇ సంతోష్ బాబు, ఏఈలు మేనక, సంతోష్, వర్కుఇన్స్ పెక్టర్లు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో సంక్రమించే వ్యాధులపట్ల జాగ్రత్త వహించాలి



నూతనకల్,13జూన్,(ప్రభాతవార్త):

వర్షాకాలంలో సంక్రమించే వ్యాధులపట్ల జాగ్రత్త వహించాలని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంతోపాటు స్థానిక గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి టీచర్లు,వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని,నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నాగంజయసుధ సుధాకర్‌రెడ్డి,ఎంపిటిసి పన్నాల రామ మల్లారెడ్డి, ఎంపిడివో సునీత,వైద్యాధికారిణి కీసర అశ్రితరెడ్డి,ఎంపివో శశికళ,ఏపిఎం కరుణాకర్, కార్యదర్శులు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


## అంటూ వ్యాధులపై అవగాహన సదస్సు

తిరుమలగిరి (ప్రభాతవార్త):




వచ్చే వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత మాట్లాడుతూ.. వచ్చే వర్షాకాలములో వచ్చే అంటూ వ్యాధులను పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. గ్రామాలల్లో మున్సిపాలిటీ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీరు నిలువ ఉండకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి, ఎంపిఓ కె.మారదయ్యా, మండల విద్యాధికారి డాక్టర్ వందన, సిహెచ్ఓ బిచ్చు నాయక్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు వార్డు ఆఫీసర్లు, నవభావాన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దృష్టికి గ్రామీణ వైద్యుల సమస్యలు



శాలిగౌరారం (ప్రభాతవార్త):

గ్రామీణ వైద్యులపై ఎన్ఎంసీ టీఎంసీ దాడులు ఆపివేయాలని రాష్ట్ర అధ్యక్షులు పొనిగిటి హనుమంతరావు, నేటి రాజేశ్వరరావు చారి, శ్రీనివాసరాజు తెలంగాణ గ్రామీణ వైద్యులపై దాడి గురించి గ్రామీణ వైద్యుల బాధను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి మన బాధలను అర్థం చేసుకొని వెంటనే స్పందించి దాడులు నిలిపివేయాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర అధ్యక్షులు పొనుగోటి హనుమంతరావు, శ్రీనివాసరాజుకి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం శాలిగౌరారం మండలం, జిల్లా కమిటీ గ్రామీణ వైద్యులు తరపున అభినందనలు తెలియజేసుకుంటున్నాము అని సీనియర్ గ్రామీణ వైద్యులు వీపూరి పరాంకుశం దునక వెంకన్న, బండారం ధనుంజయ్, మాదు వెంకన్న, శీలం శంకర్, అశోక్, శాలిగౌరారం మండల గ్రామీణ వైద్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎంపిడివో హరిసింగ్ నాయక్

మోతె,13జూన్,(ప్రభాతవార్త):



సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడివో హరిసింగ్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో అంగన్వాడి,ఆశావర్కర్లు, కార్యదర్శిలతో సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.వర్షాలు కురుస్తుండటంతో కుండీల్లో,పాత టైర్లలో ప్లాస్టిక్ కుండీల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు చేరి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని,నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూలక్ష్మి,ఏఎన్ఎం విజయలక్ష్మి,అంగన్వాడీ టీచర్లు ,ఆశవర్కర్లు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మద్దిరాల, జూన్ 13 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని గొరెంట్ల గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత _లు తీసుకోవాలని గొరెంట్ల గ్రామ స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ అమిన్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షకాలంలో వచ్చు అంటువ్యాధులు ప్రబలకుండా దోమల వలన వచ్చు మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, త్రాగునీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీటీసీ వెంకన్న, మెడికల్ ఆఫీసర్ నగేష్, ఏపీఎం మైసయ్య, పంచాయతీ కార్యదర్శి మంగ, ఆశాకార ్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్స్, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఎర్రవరం వ్యవసాయ క్షేత్రంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు ఒగ్గు మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు కర్రే లింగం, ఒగ్గు శ్రీకాంత్, గవ్వల నవీన్, కర్రీ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# సిసి చెన్నయ్య మృతి బాధాకరం కుటుంబానికి తీరని లోటు

పెన్‌పహాడ్,13జూన్,(ప్రభాతవార్త):



గ్రామీణ ప్రాథమిక నిర్మూలన సంస్థలో విధులు నిర్వహిస్తున్న మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన సిసి ఐతబోయిన చెన్నయ్య మృతి కుటుంబానికి తీరని లోటని డిఆర్‌డిఓ పిడి మధుసూదన్ రాజు ,డిపిఎం లక్ష్మినారాయణ అన్నారు. గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిసి చెన్నయ్య సంతాప సభ మండల కేంద్రంలోని సత్య గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించారు. .అనంతరం వారు మాట్లాడుతూ చెన్నయ్య విధుల్లో చురుకుగా పాల్గొనేవారిని, మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు,పొదుపు సంఘాల నిర్వహణలో వారికి చేదుడువాదోడుగా ఉండేవార న్నారు .పరామర్శించినవారిలో మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఊట్కూరి మంజుల,జిల్లా ఎపిఎంల సంఘం అధ్యక్షులు రణపంగ వెంకయ్య,ఎపిఓ సంఘం అధ్యక్షులు మామిడి శ్రీరాములు, ఏపిఎం అజయ్ నాయక్,కర్ణాకర్, రాంబాబు, మల్లేష్, సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు కెవిఎల్ , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ,రాజుబాయ్, అంతయ్య,గోవిందు,తదితరులు ఉన్నారు.

### సంతాపం తెలిపిన భుజంగరావు

సిసి చెన్నయ్య మృతిపట్ల టిపిసిసి కార్యదర్శి,మాజి మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు సంతాపం వ్యక్తం చేశారు.గురువారం చెన్నయ్య సంతాప సభలో ఆయన పాల్గొని చెన్నయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.సంతాపం తెలిపినవారిలో వివిద పార్టీలకు చెందిన నాయకులు బైరెడ్డి శ్రీనివాస్,రెడ్డి,కృష్ణారెడ్డి,ఏపిఎం అజయ్ నాయక్,రణపంగ వెంకయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఊట్కూరి మంజుల ,ఆయా గ్రామాల వివోఏలు, విబికెలు,మహిళలు ,తదితరులు ఉన్నారు.

## చిన్నారుల్లో మానసిక,శారీరక ఎదుగుదలను గమనించాలి

త్రిపురారం,13జూన్,(ప్రభాతవార్త):



చిన్నారుల వయసును బట్టి నిర్దేశించిన మానసిక శారీరక స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి అన్నారు.ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోనిత్రిపురారం మండలం రాగడప అంగన్వాడీ కేంద్రంలో గ్రోత్ మానిటరింగ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం 0-5 సంవత్సరాల పిల్లల బరువులను తూకం వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ఆ వయసుల చిన్నారుల పోషణ,ఆరోగ్య,మానసిక శారీరక ఎదుగుదల స్థితిగతులను విధిగా నమోదు చేసుకుని వారి వయసులకు అనుగుణంగా నిర్దిష్టమైన తూకం లేకుంటే లోపాలను గురించి స్థానిక వైద్యాధికారి వద్ద పరీక్షలు చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత,తదితరులు ఉన్నారు.

# రఘునాధపురంలో సాంప్రదాయంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

## -నేడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలోని మహిమాన్విత శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా మొదలయ్యారు. ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. విశేష ఆరాధనలు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పరివార దేవతలకు పంచామృత స్నాపన నవకలషణ స్థాపనలు చతుర్వేద పారాయణాలు పెళ్లి కుమారునిగా అలంకారం బ్రహ్మోత్సవ అనుజ్ఞ ఆరాధన మంత్రపుష్పం, తీర్ధ గోష్టి కార్యక్రమాలు జరిగాయి. సాయంకాలం సమయంలో హనుమాన్ చాలీసా పారాయణం గోవింద నామాల పారాయణం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం రుత్విక్ వరుణం అఖండ స్థాపనం అంకురారోపణం అగ్ని ప్రతిష్టాపనం, వాస్తు హోమం ఆలయ బలిహరణ నీరాజనం, తీర్ధ గోష్టి కార్యక్రమాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండవ రోజు శుక్రవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం జరుగుతుందని, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం రధోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



# కుష్టి వ్యాధిపై శిక్షణ కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కుష్టి వ్యాధిపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎం న్వో డాక్టర్ అజీజ్, డిపిఎంఓ అర్జున్ గౌడ్‌లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించి వ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే వారిని సరియైన వైద్యం ఉన్నదని తెలిపారు. ఇట్టి వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నయం అవుతుందని అన్నారు. ప్రభుత్వ పరంగా వ్యాధి నయం అయ్యేంతవరకు మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎల్‌సిడిసి సర్వే, ఎన్‌డిడి కార్యక్రమాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఎన్‌డిడి కార్యక్రమంలో భాగంగా జూన్ 20వ తారీకున ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మంఉదలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆరోజు తీసుకొని వారికి జూనన 27వ తారీఖున నులిపురుగుల నివారణ మందులను



అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంఓల పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డిపిఎంఓ ధరణి, జ్యోతి, ఎమ్మెల్యే హెచ్‌పిఓఎస్‌లు డాక్టర్ సుధీర్ రెడ్డి, డిపిఎఎంఓ ధరణి, జ్యోతి, ఎమ్మెల్‌హెచ్‌పిఓఎస్‌లు డాక్టర్ శ్రీ వాత్సవ్ రెడ్డి, డాక్టర్ రాహుల్ కుమార్, రాహుల్, డాక్టర్ సూర్య, సిహెచ్ఓ రాజయ్య, ఎంపీ హెచ్ఎస్ దయామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## -నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజు వసూళ్లను నిరోధించి నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో జగన్ మోహన్ ప్రసాద్‌కి ఎన్ఎస్‌యుఐ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠ్యపుస్తకాలు, అమ్ముతున్న విద్యాసంస్థలపై ప్రత్యేక నిఘా పెట్టి వసూళ్లకు పాల్పడిన పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా




ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, జిల్లా కార్యదర్శి ఎండి.మసూద్, అసెంబ్లీ అధ్యక్షులు బోల్లేపల్లి వినయ్, భువనగిరి మండల అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, పట్టణ కార్యదర్శి ఎండి.అసద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియం స్థలాన్ని ఆక్రమణదారుల నుండి కాపాడాలి

## -ప్రహరీ గోడ నిర్మించాలని వినతిపత్రం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వరనంయలో స్థానిక ఇండోర్ స్టేడియం అన్యాక్రాంతం కాకుండా స్టేడియం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని గురువారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు రత్నాపురం బలరాం ఆధ్వరనంయలో పంచాయతీరాజ్ శాఖ డిఈని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి కొటేష్,



యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ తదితరులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

# యువకులకు క్రికెట్ కిట్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన యువకులకు క్రికెట్ కిట్టును యూత్ కాంగ్రెస్ తుర్కపల్లి మండల అధ్యక్షుడు బాలు యాదవ్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువకులకు ఎంతో అవసరమని, యువకులు క్రీకడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన కుమార్, వల్లపు రాజు, తునికి మధుకర్, గుండెబోయిన మహేస్, రాసాల రాజశేఖర్, మల్లెబోయిన మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రం గుండ్లగూడెం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో డిఎంఎఫ్‌టీ నిధుల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఆలేరు ఎంఈపపీ గందమాల అశోక్ గురువారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు దూసరి ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంద్రారాజు వెంకటేశ్వరరాజ్, మురళి, ఎంపీటీసీ జూకుంటి అనురాధ అనిల్, ఇసాక్, డైరెక్టర్ రామ్ రెడ్డి, సెక్రటరీ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవంకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ కాలనీలో విలాసాగర్ రేణుక నివాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆలేరు మాఈజ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ఎండీ.ఫయాజ్, డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షులు రాజు, కుత్తటి అంజన్ కుమార్, సీసా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌లో సాగు కోసం రైతాంగానికి విత్తనాలు, ఎరువులు అందించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 13 ప్రభాతవార్త

ఖరీఫ్‌లో సాగు కోసం రైతాంగానికి విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో గురువారంహుజూర్‌నగర్ ఆర్డీవో ఆ ఫీస్‌లో రైతాంగం సమస్యలపై మెమె వారాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య మాట్లాడుతూ ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర, జిల్లా స్థాయిలో వ్యవసాయ ప్రణాళిక నిర్దిష్టంగా ప్రకటించకపోవడం శోచ నీయ మన్నారు. హుజూర్‌నగర్ డివి జన్‌లో ఎక్కువ భాగం వరితోపాటు పత్తి, మిర్చి పండిస్తారని వీటికి సంబంధించిన విత్తనాలు అందించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయ కార్యాలయం ద్వారా, పిఏసిఎస్‌ల ద్వారా విత్తనాలు అందుబాటులో ఉండకపోవడం వల్ల రైతాంగం బయట కల్తీ విత్తనాలు కొని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. . కల్తీ విత్తనాలను నివారించాలని, ప్రభుత్వం రైతుబంధు వెంటనే ఇవ్వాలని, రైతాంగానికి వెంటనే రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు ఉచితంగా ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని, ఎడమ కాలువపై అనుబంధంగా ఉన్న చిన్న కాలువలను తక్షణమే మరమ్మత్తులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు మేకల కనకారావు, కాకి అజయ్, నూకల చంద్రం, సైదులు, వి.నరసింహారావు, గండు వెంకన్న, పెద్ద సాంబయ్య, కోడి సైదులు, లచ్చయ్య, శ్రీను, కొమరయ్య తదితరులుపాల్గొన్నారు.




# హుజూర్ నగర్ వార్త

## ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ కార్యక్రమం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 13 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాబాషా, గొట్టె శ్రీనివాస్, ఆర్.శ్రీను, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, కౌన్సిలర్ సౌజన్య, ధనుంజయ్, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల నివారణ

నేరేడుచర్ల జూన్ 13 ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను నివారించవచ్చని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ సూచించారు. ఆయన గురువారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల అవగాహన సమావేశంలో మాట్లాడుతూ మన ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో మంచినీటి నిల్వలు లేకుండా చేసినట్లయితే డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమలను నివారించవచ్చని ప్రతి ఒక్కరు మంచి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. మురుగు గుంటలు లేకుండా చూసుకోవాలని, అదేవిధంగా సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి పున్న నాగిని, పిడి మెప్మా, రేణుక, మేనేజర్ వై.వీరారెడ్డి, వార్డు అధికారులు, ఇంఛార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కార్యాలయ అధికారులు, మెప్మా సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాసీం సాహెబ్ సేవలు మరువలేనివి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 13 ప్రభాతవార్త



ఖాసీం సాబ్ సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లీశ్వరి అన్నారు. గురువారం ఆకస్మికంగా మృతి చెందిన ఖాసిం సాహెబ్ మృతదేహంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ పార్టీకి, పిఆర్‌పి సంఘ అధ్యక్షునిగా పేద ప్రజలకు ఖాసీం సాహెబ్ ఎనలేనిసేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెట్టి ప్రసాద్, ఇందిరాల వెంకటేశ్వర్లు, దుగ్గి బ్రహ్మం, సుజాత, సోమగాని సైదులు, రసూల్, వెంకటేశ్వర్లు, లక్ష్మీ, రవీందర్ , వెంకయ్య పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవం, హారతులు, అభిషేకములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య, ఉచిత పౌష్టికాహారములను చిన్నారులంతా ఉపయోగించుకోవాలి

మేళ్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన అంగన్వాడి బడి బాట కార్యక్రమాల్లో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గల 2 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాలలోపు వయసు గల బాల బాలికలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి ఉచిత విద్య, ఉచిత పౌష్టికాహారాలను చిన్నారులు ఉపయోగించుకునే విధంగా తల్లిదండ్రులంతా శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. 2 సంవత్సరాల వయసు నిండిన బాల బాలికలందరినీ తప్పనిసరిగా స్థానిక అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటలు, పాటలు, కథలతోపాటు సంభాషణలు నేర్పిస్తారని, మంచి అలవాట్లు అలవడే విధంగా శ్రద్ధ తీసుకుంటారని, చిన్నారులలో సృజనాత్మకత పెంపొందించేందుకు అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తారని, యుకెజి వరకు పూర్తి స్థాయి ప్రాథమిక విద్య నేర్పిస్తారని, నిపుణులు సూచించిన ఆట వస్తువులను ఉపయోగిస్తారని, చిన్నారులను నిరంతరం పరిశీలిస్తుంటారని, ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పరీక్షలు నిర్వహించి ప్రగతిపత్రాలు అందజేస్తారని అన్నారు. చిన్నారులపై ఒత్తిడి లేకుండా ఆట పాటలతో అక్షరాలను నేర్పిస్తారని, ప్రతి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు గుడ్లు, టిఫిన్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం వివిధ పౌష్టికాహారాలు అందిస్తూ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది చేత, ఆశ కార్యకర్తల చేత ప్రతి నిత్యం వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ తమ పిల్లలను 2 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రాల్లో ఉంచి తదుపరి స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలని, పాఠశాలల్లో కూడా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉచిత మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారాలు అందజేస్తారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సౌకర్యాలను చిన్నారులంతా, విద్యార్థులంతా ఉపయోగించుకోవాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు చిన్నారులకు మంచి సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ దినోత్సవం

నేరేడుచర్ల జూన్ 13 ప్రభాతవార్త




నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ కుట్టు మిషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక జాన్‌పహాడ్ రోడ్డులో ప్రధాన బట్టలషాప్ ముందు కుట్టు మిషన్ వృత్తితో 30 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న మహబెల్లి శంకర్, జ్యోతిలను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ వృత్తిలో 30 సంవత్సరాలుగా పని చేసుకుంటూ ప్రధానవీధిలో పని చేస్తున్న వీరిని గుర్తించి జాతీయ కుట్టు మిషన్ దినోత్సవం సందర్భంగా సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, క్లబ్ సభ్యులు ఎస్‌కె.యూసుఫ్, గుండ్రెడ్డి సైదిరెడ్డి, మూలగుండ్ల వెంకటరెడ్డి, మాతంగి సైదులు, కొణతం ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబానికి చేయూత

### ఎంజిఎఫ్ ద్వారా రూ.50 వేలు ఆర్థిక చేయూత

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 13 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో 3వ వార్డుకు చెందిన పేద ఒంటరి మహిళ ఖాజా బేగం కుమార్తె ఎస్.కె.జబీన్‌కి ఎంజిఎఫ్ బ్యాంకు ద్వారా ఇచ్చిన రూ.50 వేల చెక్కును గురువారం వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అందించారు. పేద కుటుంబంలో అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి వారికి ప్రతి నెల రూ.1500ల చొప్పునసంవత్సరానికి రూ.18 వేలు అందజేస్తున్నటువంటి ఎంజి ఫౌండేషన్ సింగిల్ విడో డాటర్ స్కీం పథకం వివాహ సహాయం కింద రూ.50 వేలు చేయూత అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ బ్రాంచ్ ఎంజిఎఫ్ మేనేజర్ నరేష్, రాజేష్, నాగులు పాల్గొన్నారు.








తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# రైతు సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తా

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>
మోత్కూర్ సింగిల్ విండో రైతు సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, నూతనంగా చైర్మన్ బాధ్యత చేపట్టిన పేలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం బాధ్యతలు తీసుకొని పాత్రికకే సమావేశంలో మాట్లాడారు. చైర్మన్ మాట్లాడుతూ.. గతంలో ఉన్న చైర్మన్ సంఘాన్ని తప్పుదోవ పట్టించి సహకార సంఘాన్ని రైతులుకి అందుబాటులో ఉంచకుండా కేవలం ఆయనకు పబ్బం గడిపే వారికే సహకార సంఘం డబ్బులను చిల్లర వ్యాపారాలకు సాకుగా చూపి రోడ్లపై తిరిగే వారికి లోన్లు ఇచ్చి సహకార సంఘాన్ని తప్పుదోవ పట్టించారని ఆయన విమర్శించారు. కేవలం రైతులకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను, ఎరువులను రైతులకు అవసరమయ్యే పనిముట్లను సరఫరా చేసి రైతు సహకార సంఘాన్ని రైతులకు చెందే విధంగా సహకరిస్తానని ఆయన తెలిపారు. సహకార సంఘాన్ని అభివృద్ధి చేసి డైరెక్టర్ల సహకారంతో రైతులకు 24 గంటలు అందుబాటులో ఉం టా నని ఆయన తెలిపారు. గత పాలకుడు రైతుల కష్టాలు పట ్టించుకోకుండా పట్టణాలకే పరిమి తం అయ్యారని, అలా కాకు ండా సహ కరించచే విధంగా రైతులకు పూర్తి సహకారం అం దిస్తానని తెలి పారు. ఈ స మావేశంలో సంఘ డైరెక్టర్లు బయని చంద్రశేఖరు, ఆకుల వెంకటేశం, పద్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మన్నలు పొందిన వారే ప్రజాస్వామ్యంలో కొనసాగుతారు

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>
ప్రజాస్వామ్యంలో ప్రజల మన్ననలు పొందిన వారే పదవులు పొంది ప్రజలకు సేవ చేస్తారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గురువారం మోత్కూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజాసమస్యలు పరిష్కరించకుండా అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని అవిశ్వాసాల ద్వారా ప్రజలకు దూరమయ్యారని ఆయన అన్నారు. అడ్డగూడూరు, మోత్కూర్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్‌లను అవిశాస్వామల ద్వారా తొలగించడానికి సంఘ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు ఏకమై ప్రజలకు, రైతులకు న్యాయం చేయాలని వారిని దూరం పెట్టి ప్రజలకు అందుబాటులో ఉన్న వారిని ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. మోత్కూర్ మున్సిపల్, మండల కేంద్రంలోని బృందావనం కాలువకు నిధులు కేటాయించి బృందావనం కాలువ ద్వారా ఆయకట్టు చెరువులను నింపడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టారని ఆయన విమర్శించారు. మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, వారం రోజులలో అభివృద్ధి పనులు పూరిస్థాయిలో మొదలుపెట్టాలని ఆయన ఆదేశించారు. నియోజకవర్గంలో జరిగిన అవిశ్వాసాలన్నీ ప్రజల అభీష్ట మేరకే జరిగాయని, ఈ విజయం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి అభినందన నియమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి, ఉప్పు నూతల నరసింహారెడ్డి, డాక్టర్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి, అవిశెట్టి ఆవిలిమల్లు విజయభాస్కర్ రెడ్డి, పైల సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ విండో చైర్మన్ గా పేలపూడి ఏకగ్రీవ ఎన్నిక

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>
మోత్కూర్ మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం చైర్మన్‌గా పేలపూడి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కోపరేటివ్ బ్యాంక్ అధికారి ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. గురువారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన చైర్మన్ ఎన్నికల్లో చైర్మన్‌గా పేలకూడి వెంకటేశ్వర్లు పేరును సింగిల్ విండో డైరెక్టర్ డాక్టర్ జి.లక్ష్మి నరసింహ రెడ్డి ప్రతిపాదించగా సిహెచ్.పద్మ బలపరిచారు. చైర్మన్ అభ్యర్థిగా ఒకరే పోటీలు ఉండటంతో పేలపూడి వెంకటేశ్వర్లు సింగిల్ విండో చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధికారి ప్రకటించారు. మంగళవారం సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డిపై అవిశాస్వం పెట్టి 9 మంది సభ్యులు అవినీతి అక్రమాలకు పాల్పడిన చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి తొలగించిన సంగతి పాఠకులకు విధితమే దీనితో చైర్మన్ పదవి ఖాళీ కావడంతో గురువారం చైర్మన్ పదవికి ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించారు. గురువారం జరిగిన ఎన్నికల్లో 13 మంది సంఘ డైరెక్టర్లు ఉన్న మోత్కూర్ సింగిల్ విండోలో 9 మంది సభ్యులు హాజరై ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పేలపూడి వెంకటేశ్వర్లు చైర్మన్‌గా ఎన్నుకున్నారు. గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం బీఆర్ఎస్ పార్టీ చైర్మన్‌గా ఎన్నికైన మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్‌ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మోత్కూర్‌లో భారీ ఎత్తున బాణసంచా కాల్చి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సమిల్ నాయకత్వం వర్ధిల్లాలంటూ భారీ ప్రదర్శన నిర్వహించారు.



# కల్వర్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## శాసనసభ్యులు మందుల సామ్యేల్

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>
స్థానిక పురపాలక సంఘ సమావేశ మదిరంలో చైర్పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశానికి తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామెల్ హాజరయ్యారు. ఈ సమావేశంలో మోత్కూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించడం కొరకు రెండు స్వచ్ఛ ఆటోలు, ఒక ట్రాక్టర్ ట్రాలీ కొనుగోలు చేయుటకు తీర్మానించటడం జరిగింది. సాధారణ సమావేశం అనంతరం అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. పబ్లిక్ హెల్త్ అధికారులతో మాట్లాడుతూ.. మెయిన్ రోడ్డుకు సంబంధించిన రోడ్డు పనులు కల్వర్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించాలని పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. లేనియెడల కాంట్రాక్టు రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల మంజూరీ అయిన 10 కోట్లకు ప్రపోసల్స్ తయారు చేయవలసిందిగా మునిసిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ ఎస్‌సీ వెంకటేశ్వర్లు డై ఈఈ మనోహరి, ఏఈ సురేష్, వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్ కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# తొండలో బడిబాట కార్యక్రమం

<u>తిరుమలగిరి ప్రభాతవార్త:</u>



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ తొండ యందు మండల పరిషత్ అధ్యక్షురాలు నెమరుగముల స్నేహలత, ఎంఈఓ ఐ.శాంతయ్య, ఎంపీఓ కే.మారయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎం.మంజుల చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పరిశుభ్రతని పాటించాలని నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు జి.మురళి, ఆర్.మల్లికార్జున్ గౌడ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్షించిన నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

<u>తిరుమలగిరి ప్రభాతవార్త:</u>



తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు రోడ్డు భవనాలు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వర్కులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేసన్ పిఆర్ పంచాయతీ రాజ్ డీలు, ఏలు తదితరులు పాల్గొన్నారు.

# హావర్లీ బేసిక్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

<u>శాలిగౌరారం ప్రభాతవార్త:</u>
శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్‌లో హావర్లీ బేసిక్ టీచర్ పోస్ట్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు ప్రిన్సిపాల్ జి.రాగిణి ఒక ప్రకటనలో కోరారు. 9వ తరగతి నుంచి సీనియర్ ఇంటర్ వరకు ఎకానామిక్స్ బోధించే వారు ఎంఏ ఎకానమిక్స్‌తో బీఈడీ చేసి 3 నుంచి 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. ఈ నెల18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 20న డెమో క్లాస్ నిర్వహిస్తామన్నారు. అర్హులైన అభ్యర్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాగిణి తెలిపారు.

# ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేయాలి

## కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా

భూపాలపల్లి, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే అమలు చేయాలని సీఐటియు అనుబంధ ఆశా వర్కర్స్ యూని యన్ ప్రధాన కార్యదర్శి మెట్టు కొండలక్ష్మి, క్యాతం విజయ డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ భవేశ్‌మిశ్రాకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉప సంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో గత 30 సంవత్సరాలుగా, మైదాన ప్రాంతంలో 10 సంవ త్సరాల నుండి పని చేస్తున్నారని, ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వ హించిన అనేక ట్రేనింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా రిజిస్టర్ రాయటం, సర్వేలు చేయటం, అన్‌లైన్‌లో పనిచేయటం వంటి పనులు చేయటం జరిగింద న్నారు. బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులకు మందులను ప్రజలను అందించటం జరుగుతుందని, అదే విధంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య సుత్రాలను వివరించటంతో పాటు కరోనా



కాలంలో ఆశా వర్కర్లు ఎనలేని సేవలను అందించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేపట్టిన విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని, పీఎఫ్, ఈపీఎఫ్, ఐఎస్ఐ సౌకర్యాలు కల్పిం చాలని, ఆశా వర్కర్లకు నష్టం కల్గించే పరీక్షలను రద్దు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు వెలిశెట్టి రాజయ్య, రవికుమార్, శేఖర్, తిరుమల, శైలజ, రాజేశ్వరి, శారదకుమారి, రమ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ కాస్ట్ ప్రభావిత గ్రామాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని ఓపెన్ కాస్టు ఉపరితల పరిధిలోని భూములు మరియు ఇండ్లు కోల్పోతున్న గడ్డిగానిపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం సందర్శించారు. గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటి కొలతలను పరిశీలించి అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ నిర్దేశిత కొలతల ప్రకారం గడ్డిగాని పల్లి గ్రామస్తులకు నష్టపరిహారం అందించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద గ్రామానికి తరలించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని గ్రామస్తులు కలెక్టర్ తెలిపారు. అనంతరం అక్కడి నుండి భూపాలపల్లి మండల రూరల్ గ్రామమైన గుర్రంపేట గ్రామస్తులు ఓపెన్ కాస్ట్ తో ఇబ్బందులకు గురవుతన్నామని జిల్లా కలెక్టర్కు అందించిన ఫిర్యాదు మేరకు గ్రామానికి చేరుకున్న కలెక్టర్, సింగరేణి అధికారులతో కలిసి గుర్రంపేట ఎస్సీ కాలనీ లో ప్రతి ఇల్లు తిరుగుతూ తిరుగుతూ ఓపెన్ కాస్ట్ వల్ల పగుళ్ల తేలుతున్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు సింగరేణి ఓపెన్ కాస్ట్ బాంబు పేలుళ్ల సమయంలో సంబంధిత సింగరేణి అధికారులు మరియు ఆర్డీవో, ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయితీ కార్యదర్శితో పాటు ప్రజలు పాల్గొని మూడు రోజులు పరిశీలించి ఎంత మేరకు ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ ప్రభావం ఉంటుందని ఏ మేరు నష్టం వాటిల్లుతుందో అంచనావేసి పూర్తి నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలు బ్లాస్టింగ్



ల వల్ల ఇల్లు పగిలిపోతున్నాయి పశువులు చనిపోతున్నాయని, పెద్దపెద్ద బండ రౌతులు ఇండ్లపై పడుతున్నాయని ప్రజలు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాస్టింగ్ల వల్ల ఇల్లు పగుళ్ల వస్తున్నాయని దానికి సమాధానం చెప్పాలని సింగరేణి అధికారులను ప్రశ్నించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులతో అంజనవేసి సింగరేణి సంస్థ ద్వారా నష్టం వాటిల్లిన ప్రతి ఇంటికి అలాగే పంటలకు నష్టపరిహారం ఇప్పిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, సింగరేణి జిఎం హుస్సేన్, భూపాలపల్లి ఎమ్మార్వో శ్రీనివాసులు, ఆర్ఐ ప్రదీప్, ఓపెన్ కాస్ట్ ప్రభావిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన

**ప్రతి పేదవాడికి ఉచిత విద్యను అందిస్తాం**

**ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**ఐకాన్ ఆఫ్ నాలెడ్జ్‌గా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు స్ఫూర్తి**

**పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క**

ములుగు, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు మండలంలోని బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి 2024, 2025 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దస్తులు, పాఠ్య పుస్తకాలు, ఉచిత భోజనం, సిఎం బ్రేక్ ఫాస్ట్, ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఉచిత వసతి తో పాటు కాస్మొటిక్స్ ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసిందని, విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని ప్రభుత్వ పాఠశాలలలో వారి ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి అడుగు పడుతుందని విద్యార్థులు వారి తల్లి దండ్రుల ఆశయాలను నెరవేర్చాడానికి కృషి చేయాలని అన్నారు. పాఠశాలలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్య ద్వారానే విజ్ఞానం పెరుగుతుందని, అది తరగని గని లాంటిదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలకు చేర్పించాలని అందుకోసం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి చేపట్టిన బడిబాట ఈ నెల 6 నుండి 19 వ తేదీ వరకు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో చదివే 19,645 మంది పిల్లలకు ఒక జత ఉచిత ఏకరూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించడం జరిగిందని వాటి కోసం ప్రభుత్వం ఒక జతకు రూ. 75 లు చెల్లించడం జరుగుతుందని అన్నారు. ములుగు జిల్లాలో ఈ విద్యా సంవత్సరం లో 1,71,150 ఉచిత పాఠ్య పుస్తకాలకు గాను 1,42,510 పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 95,913 ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

**-కళ్యాణలక్ష్మి షాధీముబారక్ చెక్కుల పంపిణిలో**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

గణపురం, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 17 మంది కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ. 1,00,116 విలువ కలిగిన చెక్కులను గురువారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్యెల్యే మాట్లాడుతూ..పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత పాలకుల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేద కుటుంబానికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్ రావు, ఎంపీడివో భాస్కర్, ఎంపీపీ విడిదినేని అశోక్, గండ్ర సత్యనారాయణ రెడ్డి, అప్పం కిషన్, పిఎసిఎస్ చైర్మన్ ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్, పోశాల మహేష్‌గౌడ్, వడ్లకొండ నారాయణ, మామిళ్ళ మల్లేష్, నేరేళ్ల రాజు, దగడు సమీర్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇంచర్లలో పీఏసీఎస్ గోదాంనుప్రారంభించిన మంత్రి డా. సీతక్క

ములుగు, ప్రభాతవార్త :



ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం పరపతి సంఘం ఎరువుల గోదాం, కార్యాలయంను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సిహెచ్. మహేందర్ జీ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిసిఓ సర్దార్ సింగ్, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, డైరెక్టర్లు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ను మాడల్ బస్టాండ్ గా పునర్మించుటకు స్థలాన్ని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క బస్టాండ్ పరిసరాల్లో ప్రభుత్వ భూమిని సర్వే నిర్వహించి వాటి వివరాలను త్వరితగతిన అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# కెనడా వ్యవసాయ పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, ప్రభాతవార్త

కెనడా వ్యవసాయ పంటలను ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు. గురు వారం విదేశీ పర్యటనలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కెనడాలోని వివిధ రకాలైన వ్యవసాయ పంటలను మరియు వారు తీసుకుంటున్న అధునాతన వ్యవసాయ పద్దతుల గురించి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అడిగి తెలుసు కున్నారు.



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**



ప్రభాతవార్త, సూర్యాపేట : విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే ఎటువంటి అధికారి, ఉద్యోగి అయినా చర్యలు తప్పవని కలెక్టర్ ఎస్. వెంకట్రావు హెచ్చరించారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సీ.హెచ్.ప్రియాంకతో కలిసి అధికారులతో వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏ ప్రభుత్వ శాఖకు చెందిన వారైనా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని, ఎవరికి ఎటువంటి మినహాయింపులు లేవన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోని ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ పని చేయాలన్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. సక్రమంగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తామని విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు చేపడామన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి విధులకు హాజరు కావడం లేదని, జాయింట్ కలెక్టర్ పరిశీలనలో వెల్లడి కాగా ఆ శాఖకు చెందిన జిల్లా అధికారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఏ అధికారిని ఉపేక్షించేది లేదని, ఇక నుంచి జిల్లాలో ఆకస్మిక తనిఖీఉల నిర్వహిస్తామని అన్ని శాఖల సిబ్బంది, అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు, పనితీరు మార్చుకుని విధుల పట్ల బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.

# పత్తాలేని స్పెషల్ అధికారులు

## సమయ పాలనలో జాడలేని కార్యదర్శులు

**మర్రిగూడ, 13జూన్, ప్రభాతవార్త:** అనునిత్యం ఉదయం ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన పంచాయతీ గ్రామ కార్యదర్శులు సమయ పాలన పాటించడంలో జాడ కరువైందని , కనీసం వారానికి ఒకసారైనా గ్రామ సమస్యలను పర్యవేక్షించాల్సిన స్పెషల్ అధికారులు పత్తా లేదంటే ఆయా గ్రామాల ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. జనవరిలో సర్పంచుల పదవి ముగియడంతో గ్రామాలలో పారిశుధ్యం నివారణ, మిషన్ భగీరథ త్రాగునీటి సమస్య ట్రాక్టర్లతో చెత్తా చెదారం వేరు చేయడంలో, కనీస మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన కార్యదర్శుల జాడ , కనీసం రెండు రోజులకు ఒకసారి గ్రామ పంచాయతీలకు హాజరు కావాల్సిన స్పెషల్ అధికారుల పత్తా కరువైందనడంలో సందేహం లేదు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీలకు కనీసం పది కిలోమీటర్ల దూరంలో ఉండవలసిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు పట్టణాలకు పరిమితం కావడంతో ఉదయం 7 గంటలకు రావల్సినవారు 11 గంటలకు విధులకు మొక్కుబడిగా హాజరవుతూ వెంటనే మధ్యాహ్నం 3 గంటలలోపే తిరిగి వెళ్ళిపోవడం జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం అందజేయవలసిన నిధులు సరిగ్గా లేకపోవడంతో సమస్యలను పరిష్కరించడానికి కనీసం రెండు రోజులకు ఒకసారి గ్రామ పంచాయతీలకు హాజరు కావాలసిన స్పెషల్ అధికారులు తమ శాఖల సంబందించిన







విధులపట్ల ఉంటూ అదనపు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికలు ప్రభుత్వం కొన్ని నెలల తరువాత నిర్వహించేందుకు బిసి గణనలో బిజిగా ఉన్నట్లు ఉన్నతాధికారుల విశ్వసనీయ సమాచారం. అందుచేత స్పెషల్ అధికారులు ప్రత్యేక నిఘా వహించి , ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉదయం వేళలోనే గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని మండల ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# ధరణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి



**బీబీనగర్, జూన్ 13 ప్రభాతవార్త**


ధరణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే అన్నారు. గురువారం బీబీనగర్, బొమ్మలరామారం మండలాల తహశీల్దార్ కార్యాలయాలను ఆయన సందర్శించారు. ధరణి దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి దరఖాస్తులను క్లీయర్ చేయాలని, పెండింగ్ లేకుండా వేగంగంగా తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల తహశీల్దార్లు మంతపురపు శ్రీధర్, పి.శ్రీనివాస్‌డిటిలు భరత్ తదితరులున్నారు.

# అంతరాష్ట్ర కబడ్డీ, చెస్ పోటీలు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** విద్యుత్ శాఖ ఉద్యోగులలో క్రీడా పోటీల నిర్వహణ వలన వారిలో మానసిక ఉత్సాహం కలుగుతుందని, ఇతర జిల్లాల ఉద్యోగులతో కలిసి ఆటల పోటీలలో పాల్గొనడం ద్వారా ఉద్యోగుల మధ్య ఐకమత్యం, స్నేహభావం పెరుగుతాయని విద్యుత్ శాఖ సూర్యాపేట సూపరింటెండెంట్ సిహెచ్.పాల్‌రాజ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న టిజి ట్రాన్స్ కో డిస్కమ్ ఉద్యోగుల అంతరాష్ట్ర కబడ్డీ, చెస్ టోర్నమెంట్ 2024-25 వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. జూన్ 13, 14 తేదీలలో నిర్వహించే ఈ క్రీడా పోటీలలో కబడ్డీ 11 సర్కిల్స్, చెస్ పోటీలలో 16 టీమ్‌లు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ట్రాన్స్ కో డానియల్‌చ, ఎ.శ్రీనివాస్, డిఈ ఆపరేషన్ సూర్యాపేట, వెంకట కిష్టయ్య డిఈ హుజూర్‌నగర్, రాజశేఖర్ డి, భీమా నాయక్ డీఈ, స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్, స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీనివాస్, ఎఈ సురేష్ పాల్గొన్నారు.

# రవాణా పేరుతో గ్యాస్ ఏజెన్సీల అదనపు చార్జీల మోత




**పెన్‌పహాడ్, 13జూన్, ప్రభాతవార్త:** కుటుంబంలో అత్యవసర వస్తువుల్లో ప్రాముఖ్యమైనది వంటగ్యాస్‌కాగా, వంట గ్యాస్ కొనాలంటేనే వినియోగదారులకు కండ్లవెంట నీళ్ల తిరుగుతున్నాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభ్వుం ఆరు గ్యారెంటీల అమలులో భాగంటా ప్రజా పాలన ధరఖాస్తులను స్వీకరించి 500రూపాయలకే గ్యాస్ అందిస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకోలేదని వినియోగదారులు ఆవేధన వ్యక్తం చెందుతూ తమకు అందిస్తానన్న సబ్సిడీ అందటంలేదని ఆరోపణలు చేస్తుండగా, మరోపక్క గ్యాస్ ఏజెన్సీలు గ్రామాల్లోకి రవాణా చేస్తున్న గ్యాస్ సిలిండర్‌లను ముందుగా బుక్ చేసుకొని గ్యాస్‌లను అందించే క్రమంలో హెచ్‌పి, ఇండియన్, భారత్ గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ సిలిండర్‌కు ఆన్‌లైన్‌లో 876 కేంద్రప్రభుత్వం నిర్ణయించిన ధర కాగా, వినియోగదారులకు మాత్రం అదేరేటును మెసేజ్ రూపంలో అందిస్తూ గ్యాస్ పంపిని చేయడానికి వచ్చిన పంపిణిదారులు మాత్రం 940 రూపాయలను వసూలు చేస్తూ రవాణా చార్జీల పేరుతో 60నుంచి 70రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా మెసేజ్ రూపంలో అందించిన డబ్బులు మాత్రమే తీసుకోవాల్సి ఉండగా, అదనపు చార్జీల వడ్డన విధించి వినియోగదారుల నడ్డి విరుస్తున్నారు. ఇదేమిటని అడిగితే అదనంగా వసూలు చేసే ఈ డబ్బులు గ్రామాలకు వస్తుంన్నందున అందించే రవాణా చార్జీలని వినియోగదారులను మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వాస్తవంగా వాళ్ల అందించే మెసేజ్ రూపంలో వచ్చి డబ్బుల్లోనే రవానా చార్జీలు కూడా కలిపి ఉంటాయని సివిల్ సప్లై అధికారులు ఒక పక్క చెబుతున్నప్పటికీ అవేవి పట్టించుకోని గ్యాస్ ఏజెన్సీల సిబ్బంది మాత్రం అదనపు చార్జీలు వసూలు చేస్తూ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబందిత అధికారులు పట్టించుకోకపోవడంతో అదనపు చార్జీలు కట్టలేక వినియోగదారులు లబోదిబోమని ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు మండలంలోని గ్రామాల్లో వందల సంఖ్యలో గ్యాస్ సిలిండర్‌లను కొనుగోలు చేస్తుండగా, ప్రతి సిలిండర్‌కు అదనపు చార్జీల రూపంలో వేల రూపాయలు దండుకుంటున్నారని

- ఆన్‌లైన్‌లో మెసేజ్ రూపంలో 876 రూపాయలు
- వసూలు చేసేదిమాత్రం 940 రూపాయలు
- సబ్సిడీ రాకపోగా, లబ్దిదారులపై 60నుంచి 70రూపాయలు అదనపు చార్జీల భారం
- లబోదిబో మంటున్న వినియోగదారులు



వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు జోక్యం చేసుకొని వినియోగదారులకు జరుగుతున్న మోసాన్ని అరికట్టి అదనపు చార్జీలు వసూలు చేస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# మల్లన్నకు శుభాకాంక్షల వెల్లువ



**భువనగిరి ప్రభాతవార్త:** తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్ కుమార్) ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర శాసనమండిలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీన్మార్ మల్లన్నను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరై తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షీ, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ బలూల్మరి వెంకట్‌తో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అభినందించారు.

